నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 10, జూలై 2023 16 పేజీలు



## కాంగ్రెస్ పార్టీలో ఇరువర్గీయుల కుమ్ములాట

చల్లమల ఫ్లెక్సీతో శవయాత్ర నిర్వహించిన కైలాష్ అనుచరులు

అడ్డుకున్న చల్లమల వర్గీయులు



16లో...

## కామన్ సర్వీస్ సెంటర్లుగా

# పిఏసిఎస్‌లు




సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

మరింత అందుబాటులోకి మీ సేవలు

ఏర్పాట్లు ప్రారంభించిన అధికారులు

**నడిగూడెం, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తి తరుచుగా ఉపాధి, ఆదాయానికి ప్రధాన వనరుగా ఉన్నందున ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు సామాజిక, ఆర్థిక అభివృద్ధి, ఆహార భద్రత, పేదరికం తగ్గింపులో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. గ్రామాల్లో రైతులకు ప్రయోజనకంగా ఉండేందుకు వారి సౌకర్యార్థం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేశారు. మొదటగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఐరోపాలో 17వ శతాబ్దంలో సృష్టించబడ్డాయి. భారతదేశంలో 1904వ సంవత్సరంలో పిఏసిఎస్‌లను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి సత్ఫలితాలు సాధిస్తుండడంలో లాభాల బాటలో పయనిస్తున్నందున సహకార వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారు. పలు సహకార సంఘాలను కంప్యూటరైజ్ చేసిన సంగతి

2లో...



గుండెలు బాదుకుంటున్న రైతన్నలు

నిబంధనలకు పాతర, రోడ్లపై లారీల జాతర

## కలవరపెడుతున్న


# క్రషర్లు

**నల్లగొండటౌన్, ప్రభాతవార్త :** బడా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రీమంతులు ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్న క్రషర్లు ఆఊరి రైతుల పాలిట శాపంగా మారాయి. క్రషర్లతో తమ జీవితాలే ఆగమైపోతున్నాయని రైతులు గుండెలు బాదుకు ంటున్నారు. సాగు చేసిన పంటలపై పడిన దుమ్ముతో పంటలు ఎదగలేక తీవ్రంగా నష్టపోతున్నామని కన్నీళ్లు పెట్టు కుంటున్నారు. దీనికితోడు రాత్రింబవళ్లు భారీ శబ్దాలతో సమీప ఇండ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. వందలాది లారీలు తిరుగుతుండటంతో దుమ్ముతోపాటు రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. ఈ క్రషర్ల కారణంగా నల్లగొండ సమీపంలో ఉన్నప్పటికీ వెంచర్లు, విల్లాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో ఈ ప్రాంతం ఎడారిగా మారిపోతుందని స్థానికులు ఆందోళన

2లో...

## ఇటుక బట్టీలకు తరలుతున్న

# నల్లబంగారం



చోద్యం చూస్తున్న అధికారులు

**పాలకవీడు, ప్రభాతవార్త :** అధికారుల నిర్లక్ష్య ధోరణికి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమంగా నల్ల బంగారాన్ని ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారు. మండలంలోని యల్లాపురం చెరువు నుండి ఇతర ప్రాంతాలకు గత రెండు రోజులుగా నల్ల మట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం పాలకవీడు మండలంలోని యల్లాపురం చెరువు నుండి గత రెండు రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా అదే గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో ట్రాక్టర్లతో సుమారు 4 వేల ట్రిప్పుల నల్లమట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా డంప్ చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. డంప్ చేసిన నల్ల మట్టిని

2లో...

# గంజాయి పట్టివేత

నలుగురు నెరస్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

5కెజీలు గల 3 గంజాయి ప్యాకెట్లు మొత్తం 15 కేజీలు

రూ. 3లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం



**కేతేపల్లి, ప్రభాతవార్త:** జాతీయ రహదారి 65పై గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్‌పి నల్లగొండ ఆదేశాలనుసారం కేతేపల్లి పోలీస్ కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేట వైపు నుండి హైద్రాబాద్ వైపు వెళ్ళు మార్గంలో నలుగురు వ్యక్తులు పోలీస్ వారిని చూసి లారీ దిగి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా కేతేపల్లి పోలీస్ వారిని పట్టుబడి చేసి విచారించగా నేరస్తులు అందరూ

2లో...

# కామన్ సర్వీస్ సెంటర్లుగా పిఏసిఎస్‌లు

మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. సంఘాలలోని సభ్యుల అవసరాలకనుగుణంగా రుణాలను అందజేయడంతో రైతులు ఆర్థికంగా పరిపుష్టి చెందడంతో పాటు అవసరాలు తీరుతున్నాయి. తీసకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి కొత్తగా రుణాలు పొందుతూ సహకార సంఘాల సేవలను వినియోగించుకుంటున్నారు. సంఘాల్లో సభ్యత్వం ఉన్న రైతులు ఎరువులు, విత్తనాల సరఫరాతో పాటు స్వల్పకాలిక, దార్ఘకాలిక రుణాలు కూడా అందిస్తూ రైతుల అభివృద్ధికి పిఏసిఎస్‌లు పాటుపడుతున్నాయి. కొన్ని సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు కూడా నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా సంఘాలు బలోపేతమై లాభాల బాటలో పయనిస్తున్నాయి. ఒక వైపు అధికారులు, మరో వైపు ప్రభుత్వం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. రుణాలు, ఎరువులు, విత్తనాలకే పరిమితం కాకుండా వానాకాలం, యాసంగి సీజన్లలో కూడా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. ఈ నేపథ్యంలో పిఏసిఎస్‌లను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అన్ని సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా ఏర్పాటు చేసుకునేలా అనుమతి ఇచ్చింది. సహకార సంఘాల్లో మీ సేవా సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ క్రమంలోనే సంఘాలన్నింటిని కామన్ సర్వీస్ సెంటర్లుగా ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 108 సహకార సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 40, నల్లగొండ జిల్లాలో 42, భువనగిరి జిల్లాలో 26 సంఘాలు ఉన్నాయి. కామన్ సర్వీస్ సెంటర్లుగా మారిస్తే మీ సేవా కేంద్రాల్లో పొ ందే సేవలన్నీ ప్రజలు ఇక్కడ కూడా పొందే అవకాశం ఉంది. ఒక్కొక్క మ ండలంలో 1,2 మించి మీ సేవా కేంద్రాలు లేవు. మండల ప్రజలంతా వివిధ పనుల నిమిత్తం మీ సేవా కేంద్రాలకు వెళ్తుండడంతో రద్దీ ఎక్కువ అవుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ధృవీకరణ పత్రాల జారీ తదితర పనులన్నీ మీ సేవా కేంద్రాలతో ముడిపడి ఉన్నాయి. సహకార సేవా సంఘాల్లో మీ సేవ సౌకర్యాలు కల్పిస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండడంతో పాటు పనులు తొందరగా పూర్తి అవుతాయి. ప్రతి మండలంలో 1, 2 మీ సేవా కేంద్రాలు ఉండడంతో పనుల కోసం ప్రజలు గంటల తరబడి నిలబడాల్సి వస్తుంది. కేంద్ర ప్రహభుత్వ ం తీసుకున్న నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. భారతదేశంలో నూటికి 70 :శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతులు, ప్రజల స ంక్షేమం దృష్ట్యా పిఏసిఎస్ సెంటర్లను కామన్ సర్వీస్ సెంటర్లుగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా సంఘాల బలోపేతంలో భాగంగా గోదాములు కూడా నిర్మిస్తున్నారు. ధాన్యం నిల్వ చేసేందుకు గోదాములు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. సంఘ సభ్యులకు ఇన్‌పుట్‌లు, కొనుగోళ్లు, నిల్వ, పంపిణీని సమకూరుస్తునా ్నయి. విత్తనాలు, ఎరువులు, రసాయనాలు, ఇంధనాలు, వ్యవసాయ రంగాలతో వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్‌లు సహకార సంఘాలు అందిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ పిఏసిఎస్‌ల ఆర్థిక పరిపుష్టికై కేంద్ర ప్రభుత్వం కామన్ సర్వీస్ సెంటర్లుగా ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వడంతో అధికారులు చర్యలు చేపట్టారు. కొద్ది రోజుల్లో సహకార సంఘాల్లో మీ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# కలవరపెడుతున్న క్రషర్లు...

మొదటి పేజీ తరువాయి



వ్యక్తం చేస్తున్నారు. ఊరు చుట్టూ ఏర్పాటు చేసిన క్రషర్లు మా చావుకే పెట్టారంటూ మేళ్లదుప్పలపల్లి, చందనంపల్లి, రాములబండ, మోటుబాయిగూడెం గ్రామస్థులు ఆందోళన వ్యక్త ం చేస్తున్నారు. పెద్దవాళ్లకు చెందిన క్రషర్లు కావడంతో ఏమీ అనలేని పరిస్థితులు ఉంటున్నాయంటున్నారు.

## గుట్టలు ఉన్నచోట క్రషర్ మిల్లులు ఏర్పాటు...

ఊరు చుట్టు పక్క ల గుట్టలు ఉండటంతో పెద్ద ఎత్తున ఇక్కడ క్రషర్లు ఏర్పాటు చేసి కంకరరాయి, డస్ట్ వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నల్లగొండ పరిధిలో ప్రస్తుతం 5 క్రషర్లు పని చేస్తున్నట్లు రెవిన్యూ రికార్డులు చెపుతున్నాయి. 24గంటలపాటు క్రషర్లు నడుస్తూనే ఉంటాయి.

## నిబంధనలకు పాతర, రోడ్లపై లారీల జాతర ..

ప్రజా ప్రతినిధులు, పేరుపొందిన వాళ్ల క్రషర్లు నిర్వహిస్తుండటంతో నిబంధనలు పాటించకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక క్రషర్‌కు అనుమతి తీసుకొని రెండు, మూడు అనధికారంగా నడుపు తున్నట్లు ఆరోపణలునా ్నయి. 5 నుండి 25ఏళ్ల వరకు లీజుకు తీసుకుంటున్న నిర్వాహకులు రికార్డుల్లో తక్కువ భూమి లెక్కలు చెప్పిఅనధికారంగా పక్కన భూమిలో కూడా క్రషర్లు నడుపుతున్నట్లు స్థానికులు చెపుతున్నారు. రోజువారీగా వందలాది లారీలు తిరుగుతుం డటంతో దుమ్ము వస్తుంది. దుమ్ము రాకుండా రోడ్లపై నీళ్ల పోయించాలని ఆదేశాలున్నాయి. కానీ ఎవరూ పాటించడం లేదు. కంకర, డస్ట్ లారీలలో తరలిస్తున్న సమయంలో దానిపై తాటిపత్రి(కవర్) కప్పి పెట్టాల్సి ఉంటుంది. కానీ అలాగే లారీలు వారు తరలిస్తుండటంతో వెనుక వచ్చే వాహనాలపై డస్ట్ పడుతుంది. భారీ లోడ్‌లతో లారీలు వెళుతుండటంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. దుమ్ముతో ఆయా గ్రామాలలో వృద్ధు లు, పిల్లలకు శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ప్రతినిధులు, లీడర్లవే..

జిల్లా కేంద్రాలు, తదితర కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్రషర్లు అన్ని ప్రజా ప్రతినిధులు, లీడర్లవే కావడం గమనార్హం. 1,000 ఎకరాలలో పచ్చని పంటలతో కళకళలాడిన పల్లెలు ఇపుడు ఎడారిగా మారడానికి కారణం ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు పట్టి ంచుకోరు. ప్రశ్నిస్తున్న వారిని బెదిరిస్తున్నారు. పంటల సాగు చేయకుండా వ్యవసాయానికి దూరం అవుతున్న రైతులను ఎవరు ఆదుకోవాలి...? దుమ్ముతో వ్యాధులు బారిన పడుతున్న వృద్ధు లు, పిల్లల పరిస్థితి ఏమిటి..? అని గ్రామస్థులు క్రషర్లు నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున వెంచర్లు వెలుస్తున్నాయి. ఇళ్లన్నీ క్రషర్ల బాంబు పేలుళ్లకు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్థు లు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇళ్ల నిర్మాణానికి, వ్యవసాయానికి పనికి రాకుండా పోయిన ఇక్కడి భూములను చూస్తూ రైతులు కన్నీళ్ల పెట్టుకుంటున్నారు. క్రషర్లతో తమ భూములు ధరలు పలకడం లేదంటున్నారు.

## వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం...

క్రషర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దుమ్ముతో కొత్త రోగాలు వస్తున్నాయి. ఎన్నోసార్లు కలెక్టర్‌కు, అధికారులకు ఫిర్యాదులు చేశాం. పర్యావరణం పూర్తిగా కలుషితమైంది. డస్ట్‌తో వ్యాధులు వ్యాపిస్తు న్నాయని డాక్టర్లు చెపుతున్నారు. ఇక్కడ ఉన్న క్రషర్లు లీడర్లు, పార్టీల వారివి. వారిని ఎవరు ఏమీ అనలేని పరిస్థితి. కాయ కష్టం చేసి ఇళ్లు నిర్మించుకుంటే బాంబు పేలుళ్లతో పగుళ్లు వస్తున్నాయి. పంటలు పండటం లేదు. ఈ క్రషర్లతో నానా ఇబ్బం దులు పడుతున్నాం. ఇవి ఇక్కడ నుండి వెళ్లిపోతే ఊరంతా పండగ చేసుకుంటాం. అధికారులు మా బాధలు అర్ధం చేసుకోవాలని మేళ్లదుప్పలపల్లి, చందనంపల్లి, రాములబండ, మోటుబాయిగూడెం, కాకులకొండారం రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్త ం చేస్తున్నారు.





# ఇటుక బట్టీలకు తరలుతున్న నల్లబంగారం

మొదటి పేజీ తరువాయి

నేరేడుచర్ల మండల కేంద్రంలోని దిర్శించర్ల గ్రామపంచాయితీ పరిధిలోని ఇటుక బట్టీలకు లారీల ద్వారా రాత్రి వేళల్లో తరలిస్తున్నట్లు సమాచారం. టిప్పర్ మట్టిలోడు సుమారు రూ. 10 వేల నుండి 15 వేల వరకు అమ్ముతున్న ఈ రోజుల్లో యల్లాపురంలోని నాణ్యమైన నల్ల బంగారం లాంటి నల్లటి చెరువు మట్టి కొందరి జేబులు నింపి అక్రమంగా తరలించి ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. పట్టపగలే యల్లాపురం చెరువులో రెండు జేసీబీలు, 40 ట్రాక్టర్ల ద్వారా నల్ల మట్టిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు అక్రమంగా తోలుకుపోతున్నా ఈ తతంగమంతా సంబంధిత అధికారుల. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే జరుగుతుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్లు చూస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తునా ్నరు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మట్టి అక్రమ రవాణాను ఆపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పగలు తవ్వకం - రాత్రి తరలింపు

గత రెండు రోజులుగా మండలంలోని యల్లాపురం గ్రామ శివారులోని చెరువు నుండి నల్ల మట్టిని పగటి పూట తవ్వి, రాత్రి పూట ఆ మట్టిని టిప్పర్ల ద్వారా నేరేడుచర్ల మండలంలోని ఇటుక బట్టీకి తరలిస్తున్నారు. రెండు రోజుల్లోనే సుమారు 4 వేలకు పైగా ట్రాక్టర్ల మట్టిని యల్లాపురం పొలాల్లో డంప్ చేసినట్లు సమాచారం. ఈ డ ంప్ చేసిన మట్టిని రాత్రి సమయంలో టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. భారీ లోడుతో టిప ్పర్ లారీలు రహదారులపై తిరగడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### చెరువుల్లో మట్టిని తీయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి:

చెరువుల్లో మట్టిని తీయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. తరువాత నీటి పారుదల శాఖ, మైనింగ్ శాఖతో పాటు గ్రామపంచాయితీ పర్మిషన్ కావాలి. కానీ మండలంలోని యల్లాపురం ఏ అధికారులతో సంబంధం లేకుండా ఇందుకు భిన్నంగా మట్టిని తరలిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకు ండా పెద్దల అండదండలతో లక్షల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం.

### ఇటుక బట్టీలకు చెరువు మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: నీటి పారుదల శాఖ డిఈ అమరేందర్‌రెడ్డి

ఇటుక బట్టీ లకు చెరువు మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని నీటి పారుదల శాఖ డీఈ అమరేందర్‌రెడ్డి అన్నారు. కొన్ని రోజుల క్రితం యల్లాపురం రైతులు చెరువు మట్టిని పొలాల్లో ఎరువుగా వాడుకుంటామని ధరఖాస్తు చేసుకున్నారు. పొలాల్లోకి మట్టిని తోలుకోవడంపై ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. అక్రమంగా ఇటుక బట్టీ లకు తరలిస్తేనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి



ఒడిస్సా రాష్ట్రానికి చెందినవారు. నేరస్తుల వివరాలు 1.పేరు : సీసా అర్జున్ తండ్రి దాము, వయస్సు 23, కులం: ఎస్టీ, వృత్తి కూలీ, ఆర్/ఓ, గాదగుర్రై, దోరగూడ జి.పి., మం॥ చింత్రకుంట, జి॥మల్కంగిరి, 2. ఖిల్లా జగ్రతే తండ్రి భైమా, వయస్సు 23, కులం: ఎస్టీ, వృత్తి: అగ్రికల్చర్, ఆర్/ఓ : తత్మగూడ గ్రామం, దోరగూడ జి.పి., మం॥చిత్రకొండ, మల్కన్‌గిరి జిల్లా, 3. కర్మ మాదకామి తండ్రి పూర్ణ మాదకామి, వయస్సు 20, కులం: ఎస్టీ, వృత్తి: కూలీ, ఆర్/ఓ జిలేరిగూడ గ్రామం, జార్‌పల్లి మండలము, మల్కంగిరి జిల్లా, 4. మాస కోబసి తండ్రి బుట్టి కోబసి, వయస్సు 27, కులం: ఎస్టీ, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్, గోరిగూడ గ్రామం, గౌడగూడ మండలము, మల్కంగిరి జిల్లా వీరంతా ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారన్నారు. వీరు గంజాయి వ్యాపారం చేసి సులభంగా డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. అందులో భాగంగా తేది 7.7.2023 రోజు ఎ1టుఎ4 లుగా వారి గ్రామానికి దగ్గరలో గల అడవుల్లో గుర్తు తెలియని వారి వద్ద నుండి కెజి ఎండు గంజాయ్, రూ. 3వేలు కొనుగోలు చేసి హైద్రాబాద్‌కి వెళ్ళి గంజాయ్ కావలసిన వారికి ఎక్కువ ధరకు అనగా కెజి 20వేలు అమ్ముటకు వారి ఊరి నుండి బయలుదేరి హైద్రాబాద్ వెళ్ళుచుండగా మార్గం మధ్యలో కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్దకు వచ్చే సరికి వాహనాలు తనిఖీ చేస్తున్న కేతేపల్లి పోలీసు వారు వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి 5కెజీల గల 3 గంజాయి ప్యాకెట్లు మొత్తం 15 కెజిల గంజాయిని తహశీల్దార్, కేతేపల్లి సమక్షంలో స్వాదీనం పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసు చేధించిన రాఘవరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శాలిగౌరారం, బి. శ్రీకాంత్ గౌడ్, యస్ఐ ఆఫ్ పోలీస్ కేతేపల్లి పి.యస్. మరియు సిబ్బందిని యన్. నర్సింహారెడ్డి, ఎస్‌డిపిఓ నల్లగొండ అభినందించారు.

# ఘనంగా ఏబివిపి 75వ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండ,9జులై,ప్రభాతవార్త:



విద్యార్థుల సమస్యలకోసం నిరంతరంగా పని చేస్తూ దేశం కోసం విద్యార్థులను జాతీయవాదులుగా ఏబివిపి తయారు చేస్తుందని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపిచంద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఏబివిపి 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏబివిపి ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 40లోల మంది సభ్యత్వాలతో దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబివిపి అన్నారు.నల్లగొండ జిల్లాలో ఏచూరి శ్రీను, మన్నెం మల్లారెడ్డి, సూర్యాపేటలో కోతి పాపిరెడనఇద, జక్క రవీందర్‌రెడ్డితో పాటు తెలంగాణ వ్యాప్తంగా సుమారు 40మందికి పైగా ఏబివిపి కార్యకర్తలు జాతీయవాద సిద్దాంతం కోసం బలయ్యారని గోపిచంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల రాకేష్,అంకురి శ్రావ్య, కటికల ఈశ్వర్,ఆకాష్, ప్రేమ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకన్నగౌడ్

పెన్‌పహాడ్, జూలై 9 ప్రభాతవార్త :



పెన్‌పహాడ్ మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా నర్సింగ్ వెంకన్నగౌడ్ ఆదివారం ఉద్యోగ భాధ్యతలను చేపట్టారు. మద్దిరాల మండలం ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వెలువడిన ఉత్తర్వుల్లో భాగంగా బదిలీపై ఇక్కడకు విచ్చేశారు. కాగా గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ గత నెల 5న కేతేపల్లి మండలానికి బదిలీపై వెళ్లిన విషయం విదితమే. ఈయన బదిలీపై వెళ్లిన తరువాత కొన్ని రోజుల పాటు ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండడంతో పాటు ఇటీవల కొద్ది రోజుల క్రితం చివ్వెంల మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మధునాయుడుకు ఇంచార్జి ఎస్ఐగా భాధ్యతలు అప్పగించారు. నూతనంగా పదవీ భాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకన్నగౌడ్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు స్థానిక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, జూలై 9 ప్రభాతవార్త



గ్రంధాలయాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బానోతు బాలమ్మ అన్నారు. మండలంలోని గుండ్రాం పల్లి గ్రామంలోని గుండ్రాంవల్లి గ్రంధాలయం, సమాచార కేంద్ర(గ్రిక్)ను ఆమె ఆదివారం సందర్శించారు. గ్రంధాలయంలోని పుస్తకాలు, దినపత్రికల వివరాలను గ్రంధాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు గ్రంధాలయం ఆవశ్యకత, పుస్తకాలను పఠనం చేసే విధానాన్ని తెలిపారు. ఈ గ్రంధాలయాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో గ్రంధాలయాలను ఏర్పాటు చేసుకుంటే దేశాభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

నాగారం 09 ప్రభాతవార్త

స్వచ్ఛంద సేవా సంస్థ ఆరాధ్య ఫౌండేషన్ చైర్‌పర్సన్ తాడోజు వాణి జన్మదిన వేడుకలను ఆదివారం నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద భారీ కార్ల కాన్వాయ్‌తో ర్యాలీ నిర్వహించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొర్ల నాగరాజు, భార్గవ్, మధుసుదనరెడ్డి, బుక్క శ్రీను, నరేష్, వెంకన్న, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

చిట్యాల, జూలై 9 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అందించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్టాల నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వావిళ్ల మహేష్, మహంకాళి బాలమ్మ, సిరపంగి యాదయ్య, మర్రి సులోచన, మారెమ్మ, జనపాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## పేదరిక నిర్మూలనకు వైశ్య బంధు ఏర్పాటు చేయాలి

చిట్యాల, జూలై 9 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల పేదరిక నిర్మూలన కోసం వైశ్య బంధు ఏర్పాటు చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులను అవమానకరంగా మాట్లాడిన వారిపై పోలీస్ శాఖ, న్యాయ వ్యవస్థ కఠినంగా వ్యవహరించాలని కోరారు. సమృద్ధిగా నిధులు విడుదల చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నిరుపేద ఆర్యవైశ్యులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్‌రూమ్‌లో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అంజయ్య, మేడ శెట్టి అంజయ్య, జయారపు బుచ్చయ్య, బిజ్జాల సోమయ్య పాల్గొన్నారు.

## శేఖర్‌రెడ్డి మండలి చైర్మన్ నివాళులు

చిట్యాల, జూలై 9 ప్రభాతవార్త



తన చిన్ననాటి స్నేహితుడు మండడి శేఖర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం జరిగిన శేఖర్‌రెడ్డి సంతాప సభలో ఆయన చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్. భాస్కర్‌రావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తన చిన్ననాటి మిత్రుడైన శేఖర్‌రెడ్డిని కోల్పోవడం అత్యంత భాదాకర మన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఉప్పల్‌రెడ్డి, చికిలంమెట్ల అశోక్, పొన్నం లక్ష్మయ్య, మండడి జనార్ధన్‌రెడ్డి, శీలా రాజయ్య, వేలుపల్లి శంకరయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, కర్నాటి రామ్ నర్సింహారెడ్డి, మేడిశెట్టి శ్రవణ్, వరకాంతం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గరిడేపల్లి జూలై 9 ప్రభాతవార్త

యూటర్న్ దాటుతుండగా వేగంతో వచ్చిన లారీ ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో ఆది వారం చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళితే మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పోలగాని సాయి(23) అదే గ్రామానికి చెందిన బాసం శంకర్‌తో కలిసి బైక్‌పై కీతవా రిగూడెం వచ్చి కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్నారు.రాయినిగూడెం గ్రామంలోని చౌరస్తాలో యూటర్న్ తీసుకుంటుండగా హుజూర్‌నగర్ వైపు నుంచి వచ్చిన లారి ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈప్రమాదంలో పోలగాని సాయి అక్కడికక్కడే మృతి చెందగా శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శంకర్‌ను హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. సాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మృతురాలి కటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,9జూలై,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ఆవుల కౌసల్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా , ఆమె కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతదేహానికి నివాళులర్పించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నగిరి వెంకన్న, తదితరులు ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

నాగారం 09 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన చిత్తలూరి వెంకన్న(50) ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి మాదిరిగానే సాయంత్రం సమయంలో కల్లు గీయడానికి తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని చిన్నారి మృతి

మిర్యాలగూడ క్రైం, జూలై 9 ప్రభాతవార్త



ఇసుక ట్రాక్టర్ ఢీకొని చిన్నారి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులుగౌడ్, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దామ నాగరాజు-చంద్రకళ దంపతులకు ఐదేళ్ల బాబు, నాలుగు సంవత్సరాల కుమార్తె పునర్వి ఉన్నారు. కూలి పనులు చేసుకునే వారు. చిన్నారిని సమీపంలోని బంధువుల వద్ద విడిచి వెళ్లేవారు. చిన్నారులతో కలిసి అడుకుంటున్న చిన్నారి సోదరుడి వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే డ్రైవర్ ఇసుక ట్రాక్టర్ అతివేగంగా దూసుకొచ్చి చిన్నారిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

అడ్డగూడూరు 09 ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మానాయికుంట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కదారి వెంకన్న(45) గత మూడు సంవత్సరాల నుండి మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్నాడు. ఆరోగ్యం కోలుకోకపోవడం వల్ల ఈ నెల 5న మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించాడు. స్థానికులు కొంతసేపటికి తన తల్లి ముత్తమ్మకు సమాచారం పంపగా హుటాహుటిన చేరుకొని నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన తండ్రి వెంకన్న మృతిపై తన కొడుకు నవీన్‌కు ఏలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.


## ప్రతిక ప్రకటన

మహారాజశ్రీ పిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
O.s No. 28of 2019

Between:

గంటా సోమి రెడ్డి మరియు ఇతరులు ..వాదులు

మరియు

నెమరుగొమ్ముల శాతవాహన రావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

To

1.కొడకండ్ల సోమిరెడ్డి, తండ్రి నర్సింహా రెడ్డి, వయస్సుకు సంవత్సరములు.వృత్తి:టీచర్, ఇంటి నెంబరు:7-95/5, తిరుమలగిరి గ్రామం మరియు మండలంసూర్యాపేట జిల్లా, 2. ఏడుదుడ్ల మధుసూదన్ రెడ్డి, తండ్రి సోమి రెడ్డి, వయస్సు 35 సంవత్సరములు.వృత్తి వ్యవసాయం, ఇంటి నెంబరు:197/8,తిరుమలగిరి గ్రామం మరియు మండలంసూర్యాపేట జిల్లా,3. పనాస నాగేశ్వర్ రావు, తండ్రి వెంకటయ్య, వయస్సు 45 సంవత్సరములు, వృత్తివ్యవసాయం, తిరుమలగిరి గ్రామం మరియు మండలం సూర్యాపేట జిల్లా.

పై దావాను పై వాదులు మీపై మరియు ఇతర ప్రతివాదులపై పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు.మీకు పలుమార్లు సమన్లు పంపినా అవి అందక తిరిగి వచ్చుచున్నవి కావున మీ హాజరు కొరకు పైకేసు తేది 21.07.2023 కు వాయిదా పడినది. కావున ఆ తేదీన ఉదయం. 10.30 గంటలకు మీరుస్వయంగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములుతెలియజేసుకోగలరు. లేని యెడల పై కేసు మీ పరోక్షంలో గౌరవ కోర్టు వారు తీర్పు చేయగలరు.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
వి.వేంకటేశ్వర రావు, పి.రాధాకృష్ణ,
వాదుల తరపు న్యాయవాదులు,
సూర్యాపేటసెల్: 9848202964

## కోదాడ వార్త

# బంగారు పథకం పొందిన కోదాడ వాసవి క్లబ్

*కోదాడ రూరల్, జూలై 9 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సూచనల మేరకు పలు కార్యక్రమాలు దిగ్విజయంగా చేసినందుకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల అధికారులు కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లకు బంగారు పతకాలు అందజేశారు. వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన డాన్ టు డస్క్ కార్యక్రమంలో జివి మాల్ యాజమాన్యం వారి సౌజన్యంతో 20 మంది పేద మహిళలకు రూ. 30 వేలు విలువ గల పట్టు చీరెలు పంపిణీ చేశారు. అనంతరం రైతుబంధు కార్యక్రమంలో ఇద్దరు పేద రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందజేసి రక్షకమిత్ర కార్య క్రమంలో సైనికులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య నేస్తంలో భాగంగా దారా



సురేష్‌కుమార్ కుమార్తె శాలిని సౌజన్యంతో ఇద్దరు నిరుపేద వికలాంగ ఆర్యవైశ్యులకు నెలకు సరిపడా బియ్యం, కిరాణా సరుకులు, నిత్యావసరాలు అంద జేశారు. అనం తరం ప్రజాహిత కార్య క్రమంలో భాగంగా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి సిమెంట్ బెంచీని ప్రారంభించారు. చివరగా అందరూ కలిసి కెసి గుప్తా విగ్రహానికి, కల్నల్ సంతోష్‌బాబు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉమ్మడి జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురు మూర్తి, సిరిపురపు సత్య నారాయణ, గుండా రమేష్‌బాబు, పోలిశెట్టి నవీన్, పబ్బ గీత, యాదా రాణి, జగిని ప్రసాద్, పైడి మర్రి సతీష్, దోగుపర్తి హైమావతి, చుండూరు నాగమల్లేశ్వం రావు, రంగా కోటేశ్వర రావు, కొత్తా శ్రీకాంత్, ఒరుగంటి పాండు, దోగుపర్తి శ్రీనివాసరావు, ఇమ్మడి సంధ్యారాణి, ఆముక్త మాల్యద తదితరులు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబాలను పరామర్శించిన శశిధర్‌రెడ్డి

*అనంతగిరి, జూలై 9 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు భాదిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గాదె మధు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. మధు కూతురు సంజన జాతీయ కబడ్డి క్రీడాకారురాలిగా రాణిస్తూ ఉండడంతో తప్పనిసరిగా తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. అనంతరం వాయిలసింగారం గ్రామానికి చెందిన గద్దె రఘు మాతృమూర్తి అనారోగ్యంతో భాదపడుతూ ఉండడంతో ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన శీలం గోపి అనారోగ్యంతో భాదపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తదుపరి వైద్యానికి సంబంధించి నిమ్స్ వైద్యాధికారులతో మాట్లాడి వైద్యం చేయించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డిని ముదిరాజ్ సంఘం సభ్యులు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. జడ్పీటీసి కొణతం ఉమ శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానం మేరకు త్రిపురవరంలో జరిగిన



గంగమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం సర్పంచ్ మందడి వీరమ్మ రంగారెడ్డి, భాషబోయిన భాస్కర్, చిలక రమేష్, మూసి శ్రీనివాస్, సారగండ్ల ముత్తయ్య, ముసి మట్టయ్య, టి. రామయ్య, మల్లయ్య, వేముల పుల్లయ్య, ధనుంజయ, రామారావు, చాపల శ్రీను, గుల్లపల్లి రామారావు, శీలం నాగేంద్రబాబు, గాదె రామారావు, గాదె రమేష్, వెంకన్న, రెడ్డిబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

*నడిగూడెం, జూలై 9 ప్రభాతవార్త*




సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 4వ రోజుకు చేరింది. వేతనాలు పెంచాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, పని గంటల విధానాన్ని అమలు చేయాలని తదితర సమస్యల సాధనకు నాలుగు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. గ్రామాల్లో పనులు స్తంభించిపోయాయి. వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేసే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. గ్రామాల్లో పనులు స్తంభించి పోతున్నందున ప్రజల ఇబ్బందుల దృష్ట్యా చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమ్మెకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, కార్మికులు సిహెచ్. నాగరాజు, వెంకటేశ్వర్లు, కమలాకర్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల కమిటీ ఎన్నిక

*మునగాల, జూలై 9 ప్రభాతవార్త*

టిడిపి మండల నూతన కమిటీని ఆదివారం స్థానిక కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులుగా నాదెళ్ల గోపాలరావు, గోలి పూర్ణశంకర్‌లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అడిదల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎర్రం రాజశేఖంరెడ్డి, పత్తిపాక మల్లయ్యలను ఎన్నిక చేశారు. సహాయ కార్యదర్శిగా సోమిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారిగా ఎస్‌కె సైదా, ఎల్లావుల వీరబాబు, గాడిపర్తి మోహన్‌రావు, గొల్లపూడి గురుస్వామి ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా తెలుగు యువత మండల ప్రచార కార్య దర్శిగా బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన మొలుగూరి ప్రదీప్‌ను ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ శక్తి మేరకు పార్టీ పునర్వైభవం దిశగా నడపడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, కొల్లు నర్సయ్య, ఎర్రం కృష్ణారెడ్డి, సాతులూరి గురవయ్య, గుండు నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక లారీ సీజ్

*కోదాడ రూరల్, జూలై 9 ప్రభాతవార్త*



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్ భీమనపల్లి నగేష్. జెసిబి ఆపరేటర్ అబ్దుల్ ఖదీర్, లారీ యజమాని భీమనపల్లి నాగమణిలపై కేసు నమోదు చేసి లారీ, జెసిబిలను సీజ్ చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. ఆదివారం తెల్లవారు జామున అక్రమంగా అర్వపల్లి నుండి కోదాడకు లారీలో ఇసుకను తరలించి గోపిరెడ్డినగర్‌లో జెసిబితో డంప్ చేస్తుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు పట్టణ ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో సీజ్ చేసినట్టు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం

*అనంతగిరి, జూలై 9 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని 6వ వార్డులో ఆదివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, వార్డు పరిశీలకురాలు హనుమంతు, లక్ష్మీనర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టిని అక్రమంగా అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*మునగాల, జూలై 9 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో చెరువు మట్టిని పోరంబోకు భూమిలో డంప్ చేసి అక్రమంగా అమ్ముకుంటున్న సిపిఎం నాయకుడు బుర్రి శ్రీరాములుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన సదరు నాయకుడు చెరువు నుండి మట్టిని అక్రమంగా పోరంబోకు భూమిలోకి తరలించి అక్కడి నుండి అక్రమంగా ఇటుక బట్టీల వారికి 5 వేల ట్రిప్పుల మట్టిని ఒక్కొక్క ట్రక్కు రూ. 2 వేల చొప్పున అమ్ముకుంటుండగా ఆదివారం గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దినేష్‌కు నివాళులు అర్పించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త

గత సంవత్సరం ఔటర్‌రింగురోడ్డుపై జరిగిన ఘోర కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి ప్రథమ వర్ధంతిని ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శబరి గార్డెన్‌లో నిర్వహించారు.రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు కార్యక్రమానికి హాజరయి దినేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణాలు చేసే సమయంలో యువత తమ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారితో పాటు మొత్తం కుటుంబం శోకసంద్రంలో మునగాల్సి వస్తుందని అన్నారు.కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు, గాదరి కిషోర్, విజయసింహారెడ్డి, రవి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,సారా శంకర్, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య,మనోజ్,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుమారుడు లేని లోటు తీర్చలేనిది

నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త



ఎవరికైనా కన్న బిడ్డలు అకాల మరణం చెందగా ఏర్పడిన లోటును తీర్చలేమని, కానీ తల్లిదండ్రులకు అండగా ఉండి మనోధైర్యం కల్పించ గలమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాసు శ్రీధర్ అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి ప్రథమ వర్ధంతికి ఆయన మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి హాజరయి దినేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారివెంట యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, కేతేపల్లి మండల పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు గుండ జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్‌గౌడ్, బైరెడ్డి నరేందర్ రెడ్డి, పక్షుల రాహుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దినేష్‌కు నివాళులు అర్పించిన " చేయూత " చైర్మన్


నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్.ఆదివారం మండల కేంద్రంలోని శబరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దినేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకమంలో రాగిరి శివశంకర్, బండారు రాంబాబు, సిలివేరు రమణ, బొబ్బిలి దేవేందర్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్ దశదినకర్మకు బయలుదేరి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త, జూలై 9:



హైదరాబాద్‌లోని జీఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ దశదినకర్మకు నాగార్జునసాగర్ నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. బయలుదేరి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ నాయ కులు లకుమాల మధుబాబు, ఎన్నమల్ల సత్యం, జంగాల లక్ష్మి, రావుల పాటి లింగయ్య, లకుమాల లింగయ్య, చింతమళ్ల పాండురంగయ్య, చింత మల్ల వెంకన్న, రాయల వెంకన్న, సింగం రమేష్, చెరుకుపల్లి చంద్రశేఖర్, నరేందర్, మందారి రామాంజినేయులు, ముడి చిరంజీవి, కాశీమల్ల నరేష్, నాగంటి సృజన్, లజార్ తదితరులు ఉన్నారు.

# 4వ రోజుకు చేరిన సమ్మె స్థంభించిన పారిశుద్ధ్య పనులు

నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త



తమ ఉద్యోగాల రెగ్యులరైజేషన్‌కోసం డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరుకుంది.గ్రామాలలో ఎక్కడిక్కడే పారిశుద్ధ్య పనులు స్థంభించి పోయాయి.గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె శిబిరంలో జిల్లా జేఏసి కన్వీనర్ కొండ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు.సమ్మె పాల్గొన్న సిబ్బంది పట్ల నల్లగొండ ఎమ్మెల్యే చులకనగా చూసి సమ్మెను నిర్వీర్యం చేయడానికి ప్రయత్ని స్తున్నారని, వీరి బదులు కొత్తవారిని పెట్టి పని చేయించాలని చెప్పడము అమానుషమని, గౌరవమైన పదవిలో ఉండి పి చేసుకునే వారి పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు గౌరవప్రదంగా లేవని , ఆయన వ్యాఖ్యలను జేఏసి తరఫున ఖండిస్తున్నామని అన్నారు.4వ రోజుకు సమ్మె చేరుకున్న నేపథ్యంలో సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి సమ్మెను ఆపడానికి విఫల యత్నాలు చేస్తు ఆనరు కానీ జేఏసిని పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని, ప్రత్యామ్నాయ యత్నాలు చేస్తే ఊరుకోమని సమ్మెను మరంత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.కనస వేతనం, అర్హత కలిగిన వారికి సహాయ కార్యదర్శులుగా నియామకం, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా 10 లక్షలు , ఉద్యోగ భద్రత అమలు చేసి ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేదాకా పోరాడుతామని ఆయన అన్నారు.సమ్మెలో అన్ని గ్రామాల పంచాయితీ సిబ్బంది, జిల్లా నాయకులు, మండలి నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త, జూలై 9:

హాలియా మున్సిపాలిటీలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇన్‌చార్జ్ పంబాల అనిల్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్ని కల్లో బహుజన సమాజ్ ఖవర్టీని ఖసగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, కవులు, కళాకారులు, మేదావులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తప్ప కుండా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీలోకి సాయిప్రతాప్ నగర్‌కు చెందిన పోగుల సైదిరెడ్డి, దాసరి వినోద్‌లు పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండుకా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్య నారాయణరాజు, ఉపాధ్యాక్షులు బతుకుల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, రమావత్ రమేష్, రేపాక నర్సింహా, కొమ్ము రమేష్, జిలాన మధు, అంజిగోతు శివనాయక్, చరక శివకుమార్, బైరాగి విజయ, ఏర్పుల గోవిందమ్మ, సంజునాయక్, వలికి సుధాకర్, అదిమళ్ల సత్యనారాయణ, మేదరి శేఖర్, ఏర్పుల నాగరాజు, సింగర్ రమేష్, యడవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగవ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

నిడమనూరు, జులై 9 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మె మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె ఆదివారం నాలుగవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాములు, జాయింట్ కార్యదర్శి పుల్లయ్య, కోశాధికారి విజయ్, నరసింహ, రామలింగయ్య, క్రాంతి, శ్రీను, శివ, లింగయ్య, వెంకటమ్మ, సైదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బెదిరింపులకు భయపడేది లేదు

## : సిఐటియు



**తిప్పర్తి, జూలై 9, ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతారని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ హెచ్చరించారు. ఆదివారం నాలుగో రోజు సమ్మె తిప్పర్తిలో కనొసాగుతుంది సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ఎమ్మెల్యే చేసిన మాటలు వెనక్కి తీసుకోవాలని తిప్పర్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం ఇండ్లూరులో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరించడం అవివేకమని అన్నారు. 2,50వేల జీతం తీసుకుంటున్న ఎమ్మెల్యేకు రూ. 8500తో గ్రామ పంచాయితీ కార్మికులు ఎలా జీవిస్తారో తెలుపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి వారి సమస్యలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇలాగే అసహనపు మాటలు కొనసాగితే ఎక్కడకి వస్తే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులను చర్చలకు తెలిపి వారి న్యాయమైన డిమాండ్స్‌ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షకార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, మైసయ్య భిక్షం, పరమేష్, జానమ్మ, మరియమ్మ, అంజమ్మ, కాసాని సైదులు, కల్పన, సైదులు, శాంతాబాబు, శివ, రాజు, లాలు, పర్శరాములు, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



**కట్టంగూర్, జూలై 9 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం సమస్యలు వెంటనే పరిష్క రించాలని పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు చిత్తలూరి జానకిరాములు, పొన్న అంజయ్య, కాసర్ల స్వప్నారెడ్డిలు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సమ్మెలో వారు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు, ఎవరైనా గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మి కులను సహాయ గ్రామ పంచా యతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్ గా నియమాంకాలు చేపట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. సమ్మె ను విఫలం చేసేం దుకు తాత్కాలిక ప్రాతిపదికన మల్టీపర్పస్ వర్కర్స్‌ని ఎంపిక చేసు కోవాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కానుగు వెంకన్న, కొండయ్య, ఏకుల యాదమ్మ, మేడి మైసయ్య, మేడి లక్ష్మమ్మ, గిరి, పున్నంరాజు వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

**డిండి, జూలై 9 ప్రభాతవార్త** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) డిండి నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం, ఎబివిపి 75వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శులు గొర్రె కార్తీక్, చింతకుంట్ల మహేష్, నాగిని మధులు మాట్లాడుతూ లక్షల మంది సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతుందని, మారుమూల గ్రామం నుంచి మహనగరాల వరకు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతుందన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటన ఎక్కడ జరిగినా అనుక్షణం స్పందిస్తుంది ఏబీవీపీ అని అన్నారు. కాలేజీ క్యాంపస్ లో భారత్ మాతాకీ జై వందేమాతరం అని నినదిస్తే చంపేస్తామని బెదిరించే కాలం ఒకటి నడిచింది ఇప్పుడు భారతదేశంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. నల్గొండ జిల్లాలో ఏమారి శ్రీను, మన్నెం మల్లారెడ్డి, సూర్యాపేటలో కోతి పాపిరెడ్డి, జక్కి రవీందర్‌రెడ్డి తోపాటు తెలంగాణలో సుమారు 40 మందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ వాద సిద్ధాంతం కోసం బలయ్యారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటూ గత 75 సంవత్సరాలుగా కార్యకర్తలు జాతీయవాద సిద్ధాంతం కొరకు పనిచేస్తున్నారన్నారు.



## శ్రీ శనీశ్వర దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



**దేవరకొండ,9జూలై,ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని శని సింగ పూర్‌లో కొలువుదీరి ఉన్న శ్రీ శనీశ్వర దేవాలయాన్ని ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించినట్లు తెలిపారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**మర్రిగూడ, జూలై 9 ప్రభాతవార్త** కెటిఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని యండ్లపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు జమ్ముల వెంకటేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆది వారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల రాతలు మారలేదని, మాటలతో ప్రభుత్వాలు కాలం వెళ్లదీస్తున్నా యన్నారు. వృత్తుల్లో అన్నింటికంటే ప్రమాదకరమైన వృత్తి గీత వృత్తి వారిని ప్రభుత్వం నిర లక్ష్యం చేస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో సమయంలో మంత్రి కెటిఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నల్లగొండ వార్త

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**డిండి, జూలై 9 ప్రభాతవార్త**



మండలకేంద్రానికి చెందిన కంపిలి లింగమ్మ అనే మహిళ మృతి చెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్,పొట్లబత్తిని వెంకటేశ్,నూనె జనార్దన్, కొట్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికు మండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పాలం శ్రీను, బుషిపాక గోవర్దన్, మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

## సమ్మె విరమించేదిలేదు

**.... నూనె రామస్వామి**

**దేవరకొండ,9జూలై,ప్రభాతవార్త:**



గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తేలేదని ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టే సమ్మె ఆదివారం నాలుగవ రోజుకు చేరుకుంది.ఈ సంద ర్భంగా సమ్మె విరమించాలని అధికారులు బెదిరింపులకు గురి చేయడం సరైంది కాదని అన్నారు.ఎవరు ఎన్ని చెప్పినా గ్రామ పంచా యితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. లేనిఎడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రామస్వామి హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట రాములు, మండల కార్యదర్శి అలమూరు మల్లయ్య, కార్మికులు వీరయ్య, నరసింహ, బోజయ్య,కిషన్, రమేష్, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నాంపల్లి సిఐగా నవీన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



**మర్రిగూడ, మర్రిగూడ, జూలై 9 ప్రభాతవార్త** నాంపల్లి సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా అనంతు నవీన్‌కుమార్ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లోని ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సరి ్కల్ కార్యాలయ పరిధిలో అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి బాధ్యతలు చేపట్టిన సిఐకు పూల మొక్కను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలు మారేవ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు

### ...కాంగ్రెస్ నాయకులు



***చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:***

పార్టీలు మారేవ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు అని, పార్టీకోసం పనిచేసే కార్యకర్తల్లో గుర్తించి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచుకొండ సంజయ్,పన్నాల లింగయ్య అన్నారు.ఆదివారం స్థానిక గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో డబ్బులు ఆశించి పార్టీలు మారి వేరేవారికి పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సీనియర్లను విమర్శించడం సిగ్గుచేటన్నారు.నీతికి నిజాయితీకి మారుపేరు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి తనయురాలు పాల్వాయి స్రవంతి అని అన్నారు. ఆమె ఎన్నికలలో డబ్బులు తీసుకుందని వచ్చిన ఆరోపణల విషయంలో తాము దేవాలయాలలో ప్రమాణాలు చేయడానికి సిద్ధమని అన్నారు.ఎన్నికలలో పార్టీలు మారి,కాంగ్రెస్ పార్టీ గురించి ఎద్దేవా చేసినవారే ఇప్పుడు పార్టీలోకి వచ్చి అధ్యక్ష పదవులు ఆశిస్తున్నారని అన్నారు.ఇలాంటివారికింద మేము పనిచేయలేమన్నారు. పార్టీకోసం పనిచేసేవారికి మేము, మా సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.పాల్వాయి గోవర్ధన్ రడ్డి 30సంవత్సరాల క్రితం పదవులు అమ్ముకుంటూ అంబాని,ఆదానిలను ఆస్తులలో మించేవారని అన్నారు.పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, స్రవంతి వద్ద పనులు చేయించుకుని ఇప్పుడు వారిని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఫోర్జరీ సంతకాలతో మండల పార్టీ అధ్యక్షుడు పదవి పొందాడని,అతను పార్టీలో చేరింది మే 30అయితే, మండల పదవికి ఎన్నిక అయ్యింది జనవరి 27లో అని తమ తగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నేర్లకంటి రవి సాగర్,కట్ట అంజయ్య,పన్నాల శ్యామ్, సోము లింగస్వామి, తమ్మడబోయిన రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలో ఉచిత వైద్యశిభిరం

### .....సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

***త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:***

మండలంలోని గ్రామ పంచాయితీలో రివర్‌హాస్పిటల్ మిర్యాలగూడవారిచే ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన పలువురు స్త్రీ, పురుషులు ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు. ముఖ్యంగా వృధ్ధులు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం చాలా సంతోషకరమని, సర్పంచ్‌కు ధన్య వాదాలు తెలిపారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎంతోమంది షుగర్,బిపి, ఎముకలు, కీళ్లు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారని, అదేవిదంగా కంటి చూపు సమస్యతో ఇబ్బంది పడుతున్నా రన్నారు. కంటి సమస్యతో బాధపడేవారికి మరోసారి కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి, వారికితగిన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ వర్షాకాల సీజన్‌లో ప్రజలు తమ ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### ....బాలు నాయక్




***చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:***

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మాజి ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ జంగయ్య సారధ్యంలో దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో తెరాస,బిజెపి నుండి దాదాపు 120 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగిస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.రాబోయే ఎన్నికలలో బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ది చెప్పాలన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నేటికీ ప్రజలు మర్చి పోలేదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కొండూరు భవానిపవన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ ,చైర్మన్ జ్వాలా నర్సిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి సదానందం ,వైస్ ఎంపిపి యాదిగౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు మల్లేష్,మాజి జెడ్పీటిసి హరినాయక్, మాజి ఎంపిపి రవి నాయక్,ఎంపిటిసిలు,సర్పంచులు ,వార్డు నెంబర్లు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల

***చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:***



చింతపల్లి మండలం గొల్లపల్లి స్టేజి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గొల్లపల్లి గ్రామానికి చెందిన కడారి గణేష్,అలివేలు కుమారుడు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వ దించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలంగౌడ్, నక్కమోని పరమేష్, నక్కమోని శ్రీను, పెంటమల్ల రాజు, నక్కమోని సత్తారి,యాదగిరి, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు

***చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:***




తెలంగాణ ప్రజల రక్షణ కేవలం గులాబి పార్టీతోనే సాధ్యమని మునుగోడు శాసనప సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలం లోని కస్తాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కట్ట రమేష్‌తోపాటు 20కుటుంబాలవారు బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమ క్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.అనంతరం పార్టీలో చేరివారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేపడుతున్న అబి వృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై,నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే అని భావించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో కట్ట నరసింహ,గంట సాత్విక్‌చ కట్ట గణేష్‌లు ఉన్నారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, సర్పంచ్ మెండు ద్రౌపతమ్మ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు మోండు బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆకారపు రవి, జాల వెంకటేశ్వర్లు, జిల్లా ధరరాజ్, కట్ట సైదులు, ఎస్‌కె. జాంగిర్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

***త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:***

మండలంలోని అల్వాల్‌పాడ్ గ్రామానికి చెందిన హత్యకు గురైన బొలిగొర్ల వెంకన్న కుటుంబాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఘటన వివరాలను అడిగి తెలుసు కున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని జయవీర్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనవత్ బాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, పద్మ, రాంబాబు, సైరానాయక్, హాథిరాం, శివసాయి,లింగయ్య, గంగయ్య ,తది తరులు ఉన్నారు. అదేవిదంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ 10వేల రూపాయలు, పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్ 5వేల రూపాయలు మృతుడి కటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్,ఉప సర్పంచ్ ఆర్.సేవానాయక్, నాయ కులు సత్యనారాయణ, వెంకన్న, చెవుల సైదులు, చిన్న మట్టయ్య, చంద్రయ్య, శీను, కడియం సైదులు,తదితరులు ఉన్నారు.



# రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

### ...సిపిఎం

***త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:***




గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెపై నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనలు వెల్లువెత్తాయి.ఈ సంద ర్భంగా ఆదివారం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తం చేశారు.నిరసనకు సంఘీభావం వ్యక్తం చేసిన సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ నల్లగొండ సొంత నియోజకవర్గంలో ఎన్నికల్లో పంచాయితీ కార్మికులు ఆయనకు తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య, సిఐటియు మండల కన్వీనర్ నర్సిరెడ్డి,సంఘం మండల గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అధ్య క్షులు దేవోజు సురేష్,ముత్తమ్మ,వెంకన్న, హుస్సేనమ్మ, శ్రీకాంత్, నాగ రాజు, పెంటయ్య, ప్రహ్లాద్, లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం:

***త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:***

మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మేకల వెంకట్, ఉన్నత విద్యకోసం ముగ్గురు పేద విద్యార్థులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# కెసిఆర్ అవినీతి అక్రమాలపై కేంద్రం ప్రేక్షక పాత్ర ఎందుకు..?






## - మోడీ విమర్శలపై జూలకంటి ప్రశ్న

**నేరేడుచర్లటౌన్ జూలై 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రధానమంత్రి నరేంద్రె మోడీ వరంగల్ సభలో ఆరోపించే బదులు కేంద్ర ప్రభుత్వ మెగా సంస్థలచే దర్యాప్తు చేయించకుండా ప్రేక్షక పాత్ర ఎందుకు వహిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు తల్లి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం స్థానిక అరిబండిభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ వచ్చింది అధికార పర్యటన కానీ మాట్లాడించి రాజకీయమని ఆరోపించారు. బిజెపి పార్టీ మద్దతుదారులు, సానుభూతిపరులు, అవినీతి అక్రమాలకు పాల్పడి ఘోరాలు చేసినప్పటికీ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తారని విమర్శించారు. గత 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో హద్దు పద్దు లేకుండా గతంలో ఎప్పుడు లేనివిధంగా పన్నులు, ధరలు పెంచి సామాన్య నడ్డివిరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకొచ్చి కార్పోరేట్లకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్ష పరోక్ష తోడ్పాటుతో అదాని ఆస్తి రూ.11 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. మోడీ అధికారం చేపట్టకముందు రూ.65లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు రూ.1 కోటి 45లక్షలకు చేరిందన్నారు. గత ఏడు దశాబ్దాలుగా నిర్మించుకుంటూ పరిరక్షించుకుంటూ వచ్చిన ప్రభుత్వ రంగ సంస్తలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడమో, విక్రయించడమో చేస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనం వెలికితీసి ప్రతి కుటుంబ ఖాతాలో జమ చేస్తామన్న హామీ నెరవేర్చలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసం సమాజానికి అవసరం లేని చర్యలను కేంద్ర ప్రభుత్వం సుకుంటుందన్నారు. బిజెపి వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను చీల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టేపార్టీలను బలపడనీయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన కొనసాగించాలని కోరారు. రానున్న ఎన్నికలలో బిజెపి వ్యతిరేకంగా ఉన్న పార్టీలకు మద్దతునిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా కమిటి సభ్యుడు మల్లు గౌతంరెడ్డి, పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరపతయ్య, నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**మేళ్ళచెరువు జూలై 9 ప్రభాతవార్త :** మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ, మడేలమ్మ, మడేలయ్య, బోనాల ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో దేవాలయాల, జాతరల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని అన్నారు. దైవబలంతో, దైవానుగ్రహంతో ప్రజలంతా మంచి ఆరోగ్యములతో, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఉత్సవ కార్య క్రమాలలో అభిషేకములు, ప్రత్యేక పూజా కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో పందిళ్లపల్లి శంకరరెడ్డి, బోగాల బాల వెంకటరెడ్డి, బచ్చు బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా కాళికామాత బోనాల పండుగ





**నకిరేకల్, జూలై 09 ప్రభాతవార్త :** నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్ ఎర్రకుంట పక్కన వెలిసిన శ్రీ స్వయంబు కాళికామాత ఆలయంలో ఆషాడమాస బోనాల పండుగను ఆదివారం భక్తులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం,గోత్రనామ పూజలు, శివాలయం నుంచి భజనలతో మహంకాళి బోనంను ప్రదర్శనగా తీసుకువచ్చి కాళికామాత అమ్మవారికి సమర్పించారు. పట్టణ మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలు,కోళ్లు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నిత్యభిషేకం,నిత్య అలంకరణ,ఉత్సవ విగ్రహమూర్తికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. సర్వదర్శనము కోసం బారిగా బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగుకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బోనాల పండుగతో నకిరేకల్ పట్టణం శోభయామానంగా మారి ంది. పట్టణం మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మైకులలో అమ్మవారి స్మరణాలతో పండుగ వాతావరణం నెలకొంది.

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టిపిసిసి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్‌తో పాటు వివిద పార్టీల నాయకులు, ప్రముఖులు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.







# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌లో చేరికలు

## : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, జూలై 09 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిద పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన 100మంది వివిద పార్టీల నుండి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొగురాల యాదయ్య, బొగురాలు జనార్ధన్, పాండుగుల జనార్ధన్, బండమీది వెంకన్న, పొల్లగోని సైదులు, కొరిమి సైదులు, గంగాదేవి పాపయ్య, కొత్వాల నాగరాజు, ఆదిరాల చిన్నపుల్లయ్య, ఆదిరాల లింగయ్యతో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినగేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నాయకులు సోమాయాదగిరి, పెండెం సదానందం, యల్లపురెడ్డి సైదిరెడ్డి, చెనగాని జానయ్య, బంటు రవి, ఎరుకల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# తిరుమలగిరి ఎస్ఐగా ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**తిరుమలగిరి 09 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల నూతన ఎస్ఐగా ప్రసాద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నూతనకల్ మండలంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శివకుమార్ సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తామన్నారు. మండల ప్రజలు నాయకులు సహకరించాలన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఆయన అన్నారు.

# సిఐ రాజేష్ బదిలీ

**నాగారం 09 ప్రభాతవార్త**

నాగారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన రాజేష్ ఇటీవల నిర్వహించిన బదిలీలలో సూర్యాపేట డిసిఆర్బికి బదిలీపై వెళ్లారు.

రెండు సంవత్సరాల కాలంలో శాంతి భద్రతలను కాపాడుతూ ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజా సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేసి సర్కిల్ ప్రజల మన్ననలు పొందాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సమస్యల పరిష్కారానికి సహకరించిన ప్రజలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఆయన స్థానంలో శివశంకర్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ ముత్తయ్య, తిరుమలగిరి ఎస్ఐ శివకుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిలిచిపోయిన పనులు.. రోడ్డెక్కిన కాలనీవాసులు



**మిర్యాలగూడ క్రైం, జూలై 9 ప్రభాతవార్త :** బిటిరోడ్డు వేసి ప్రయాణికులకు కష్టాలు తీరుస్తామంటూ.. పనులు చేపట్టిన కాంట్రాక్టర్..ఉన్న రోడ్డును తవ్వేశాడు.. అపై నత్తనడకన పనులు నెలలు తరబడి సాగదీస్తుండడంతో.. కంకరతేలి దుమ్ము దూళితో నరకప్రాయంగా మారడంతో అగ్రహించిన కాలనీవాసులు వెంటనే రోడ్డు పనులు చేపట్టాలంటూ రోడ్డుపై ధర్నా చేపట్టిన సంఘటన అదివారం పట్టణంలోని తాళ్లగడ్డలో చోటు చేసుకుంది. తడకమళ్ల క్రాస్ రోడ్ నుండి యాద్గార్‌ల్లి వరకు బిటి రోడ్డు నిర్మించేందుకు కొన్ని నెలల క్రితమే పనులు మొదలుపెట్టారు. గుంతలమయంగా ఉన్న పాత బిటి రోడ్డుని తవ్వేశారు. నాటి నుండి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, ఈ మధ్యకాలంలో కారణాలు ఏమైనప్పటికీ పనులు అడపాదడప కొనసాగుతూ ఉండడంతో కంకర తేలిన రోడ్డుపై వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారని, గాయాలపాలు అవుతున్నారని అరోపించారు. దీనికి తోడు విపరీతంగా దుమ్ములేస్తుండడంతో పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని, ఈ విషయమై అధికారులకు సమాచారం అందించిన స్పందన కరువైందని అగ్రహిస్తూ రోడ్డుపై ధర్నా చేపట్టారు. పట్టణ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పనులు మొదలు పెట్టేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# పొంచి ఉన్న మరో ప్రమాదం

### ఫార్మాసిటీ వ్యర్థాలతో విషతుల్యంగా మారనున్న గొలుసుకట్టు చెరువులు



**మర్రిగూడ, జూలై 9 ప్రభాతవార్త :** ఫ్లోరైడ్ భాదను మరువక ముందే మండలంలో ఫార్మాసిటీ వ్యర్థాలతో మరో పెను ప్రమాదం పొంచి ఉందని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బచావో ప్రజాయాత్ర కార్యక్రమంలో భాగంగా గొలుసుకట్టు చెరువుల సందర్శనలో భాగంగా యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామ చెరువు నుండి తాడిపత్రి, నానక్‌నగర్, మేడిపల్లి, తక్కళ్లపల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మంథన్‌గౌరెల్లి, వెంకేపల్లి తండా చర్లగూడెం, శివన్నగూడెం ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీలో వచ్చే కంపెనీలతో ఈ ప్రాంతం మొత్తం సర్వనాశనం అవుతుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో విపరీతమైన కాలుష్యభరితంగా ఈ ప్రాంతం మారుతుందని ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీ ఏర్పాటును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు పర్యావరణానికి పెద్ద పెను ప్రమాదం రానుందని ఆయన గుర్తు చేశారు. ఫార్మాసిటీతో గొలుసుకట్టు చెరువులు, కుంటలు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులకు, పర్యావరణానికి, భవిష్యత్ తరాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీలు విసర్జించే విషపూరితమైనటువంటి రసాయనాలతో గాలి, నీరు, నేల పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఫార్మాసిటీని రద్దు చేసే పోరాటం ఆగదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాజశేఖర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నరసింహ, నిరంజన్, రమేష్, పల్లె వినయ్‌కుమార్, పన్నాల గోపాల్‌రెడ్డి, దార సత్యం, లక్ష్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శేఖర్ యాదవ్, హనుమంతురెడ్డి, కేశవులు, జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ధాన్యాన్ని పట్టుకున్న పోలీసులు




**గరిడేపల్లి, జూలై 9 ప్రభాతవార్త :** మండలంలో అక్రమంగా లారిలలో తరలిస్తున్న ఐకెపి ధాన్యాన్ని పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. మండలంలోని గడ్డిపల్లిలో ఒక మిల్లుకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్‌లో భాగంగా ఐకెపి కేంద్రాల నుంచి సేకరించిన ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం తెల్లవారుఝామున పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. రెండు లారీలలో ఈధాన్యాన్ని తరలిస్తుండగా అనుమానం వచ్చిన పోలీసులు తనికీలు నిర్వహిస్తుండా పట్టుపడినట్లు తెలిసింది. ఈలారీలలో 40కెజిల సంచులలో నింపిన ధాన్యం ఉన్నట్లు సమాచారం. 40కెజిల సంచులను కేవలం ప్రభుత్వం ఐకెపి కేంద్రాలకు మా త్రమే సమకూర్చుతున్న విషయం అందరికి తెలిసిందే. ఈధా న్యం ఐకెపి కేంద్రాల ద్వారా సేకరించి ప్రభుత్వం కెటాయించిన లెవికి అందించాల్సి ఉంది. అయితే ఈధాన్యాన్ని అక్రమంగా అధిక లాభాలకోసం ఎక్కువ ధరలకు అమ్మేందుకు కొంతమంది మిల్లర్లు తరలిస్తున్నారు. ఈలారిలను సివిల్ సప్లయ్ అధికారులు పోలీసుల సహాయంతో పట్టుకున్నట్లు తెలిసింది. ఈవిషయంపై సివిల్ సప్లయ్ డిటి నాగలక్ష్మి మ్ర మాట్లాడుతు లారీలలో తరలిస్తున్న ధాన్యం ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యమని తెలిపారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న విషయం తెలిసి పట్టుకున్నట్లు తెలిపారు. రెండు లారిలలో తరలిస్తున్న ధాన్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సోమవారం టెక్నికల్ టీం ద్వారా శాంపిల్ సేకరించి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# ఖాదర్ బాయ్ ఆశయాలను సాధించాలి: ఎమ్మెల్యే



**ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ఇక్కుర్తి మాజీ సర్పంచ్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఖాదర్ బాయ్ ఆశయాలను సాధించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రం కేజేఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంతాప సభలో బాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన మృతితో బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, జెడ్‌పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ బేతి రాములు, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని శ్రీ సాయి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల దృశ్య ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించాలని అన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాల ఒక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని, ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్‌లు సింగిరెడ్డి నరసింహారెడ్డి, గుదేబాల్ నరసింహ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్, ఉపసర్పంచ్ సీతరాజు, నాయకులు చాడ కరుణాకర్‌రెడ్డి, బద్దు నాయక్, సింగం వెంకటేశం, భూసాని వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## జక్కలి ఐలయ్య యాదవ్

**చండూరు, 9జులై, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి, మంత్రులు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామిలు నెరవేర్చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలతో పాటు మునుగోడు ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలుఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. రెవన్యూ డివిజన్‌తోపాటు, కళాశాలలు, 30పడకల ఆసుపత్రి, రోడ్ల నిర్మాణం, చర్లగూడెం ప్రాజెక్టు తదితర సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.



గొర్రెలకు బదులుగా నగదు బదిలి చేస్తామని చెప్పి మాట మార్చారని అన్నారు. నగదు డ్రా చేసుకుని గొర్రెలు కొనుగోలు చేసుకునేందుకు గొల్ల కురుమలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి చండూరు పట్టణ నూతన కార్యవర్గ ఎన్నిక చేశారు. పట్టణ టిడిపి నూతన అధ్యక్షుడుగా గంట అంజయ్యను జక్కలి ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అదేవిదంగా పట్టణ కార్యదర్శిగా తోకల యాదయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నెపర్తి యాదగిరి, అధికార ప్రతినిధులుగా నందగిరి కృష్ణయ్య, కోశాధికారిగా బొమ్మగాని అనంతరాములు, సాయం కనకయ్య, కార్యదర్శులుగా జాల సత్యనారాయణ గౌరవ ప్రధాన సలహాదారులుగా బోడ భిక్షంలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, మండల పార్టీ కన్వీనర్ ఎర్రజల్ల లింగయ్య, నాయకులు గంట అంజయ్య, బోడ భిక్షం, తోకల యాదయ్య, అబ్బనగోని అంజయ్య, బొమ్మగాని అనంతరాములు, సాపిడి నరసింహ, సుంకరి ముత్తయ్య, కావలి భిక్షం, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యువతను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే దాసరిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న పెద్దపల్లి ప్రజలు
### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా



పెద్దపల్లి, (ప్రభాతవార్త).

నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ పోరాట బస్సు యాత్ర పెద్దపల్లి నియోజక వర్గానికి ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణా రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆర్కె గార్డెన్స్‌లో యువ పోరాట సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను, ప్రజలను చైతన్య పరుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును, వైఖరిని ఖండించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు కేజీ టూ పిజి ఉచిత నిర్బంధ విద్య, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు చేరో 12శాతం రిజర్వేషన్, రైతు రుణ మాఫీ, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ, ఇతర హామీలను అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు పరచకుండా మోసం చేస్తుందని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఎమ్మెల్యే పెద్దపల్లికి చేసింది ఏమీ లేదనిని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో తమ యాత్రకు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలను మోసం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపే సమయం ఆసన్నమైందని, అన్ని వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ఈ సారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌ఛార్జి తిప్పారపు సంపత్, జెమిని గౌడ్, నూగిల్ల మల్లయ్య, గోపగాని సారయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, ఎస్‌కె.అక్బర్ అలీ, ఆర్ల నాగరాజు, బర్ల శ్రీనివాస్, కోల అనిల్, పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్, ఆరె సంపతోష్, భూతగడ్డ సంపత్, చిలుక సతీష్, బండ శ్రీనివాస్, కొమ్మ శ్రీనివాస్, తమ్మనవేని శ్రీనివాస్, ముత్యాల నరేష్, పొన్నం అశోక్, మేడి అశోక్, మేకల సతీష్, అర్కుటి సంతోష్ తదితరులున్నారు.

## వరకవి సిద్ధప్ప 120వ జయంతి వేడుకలు

ముస్తాబాద్, (ప్రభాతవార్త).

వర కవి సిద్ధప్ప 120వ జయంతి వేడుకలను ముస్తాబాద్ పట్టణ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర కవి సిద్ధప్ప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చేసిన రాసిన కవితలను తెలియజేస్తూ కొనియాడారు. పార్టీలకు అతీతంగా మండల ప్రజాప్రతినిధులు, శాలివాహన సంఘం నాయకులు, సభ్యులు మల్లారపు సంతోష్ రెడ్డి, గజ్జల రాజు తదితరులున్నారు.

## నెమ్మాది దుర్గమ్మకు నివాళులు అర్పించిన పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూలై 9 (ప్రభాతవార్త



మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన నెమ్మాది దుర్గమ్మ గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో శ్రీకాంత్, ప్రవీణ్, వెంకటరెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై 9 (ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కారి్మకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి సమస్యల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాలుగవ రోజుకు చేరుకోగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 19 వేల జీతాన్ని అందించాలని, స్వీపర్లకు, వర్కర్లకు రూ. 15,500 వేతనాలను అందించాలని, అర్హత కలిగిన కారోబార్లు, బిల్ కలెక్టర్లకు పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులపై కార్యదర్శుల ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయితీ కార్మికులు రణపంగ శ్రీనివాస్, గుగ్గిళ్ల ఏడుకొండలు, గుగ్గిళ్ల రవి, బొల్లం నాగరాజు, రణపంగ సైదులు, నరేష్, లావూరి దూదియా, దేవులా, ఎల్లమ్మ, రమణ, నీరజ, వెంకటమ్మ, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి

మోతె, జూలై 9 (ప్రభాతవార్త

జీవో నెంబర్ 46ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎల్ఆర్‌బి విడుదల చేసిన పోలీస్ రి క్రూట్‌మెంట్ మొదటి నుండి నిదానంగా కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే కొత్తగా జీవో 46ను తీసుకువచ్చిందని ఈ జీవో వలన చాలా జిల్లాల అభ్యర్థులు నష్టపోవడం జరుగుతుందన్నారు. హైద్రాబాద్, సైబరాబాద్, రాచకొండలో 53 శాతం ఇవ్వడం, తెలంగాణలోని ఇతర జిల్లాలకు మాత్రం 47.1 శాతం కేటాయించడంతో గ్రామీణ ప్రాంత అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఇలా చేయడం అన్యాయమన్నారు. గతంలో 2018, టిఎస్‌ఎస్‌పి రాష్ట్ర వ్యాప్త పోస్టుగా ప్రకటించే వారు కానీ ఇప్పుడు ఈ జీవోతో జిల్లాల వరంగానే టిఎస్‌ఎస్‌పి భర్తీ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జీవోపై తలెత్తిన గందరగోళంపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇచ్చి ఈ జీవోను రద్దు చేసి ఈ నియామక ప్రక్రియను పాత పద్ధతిలోనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిపి కార్మికులకు రూ. 19 వేలు కనీస వేతనం ఇవ్వాలి

మోతె, జూలై 9 (ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులకు జీవో 60 ప్రకారం రూ. 19 వేలు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరుగుతున్న నాలుగవ రోజు సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం వీధులను పరిశుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకిరీ చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆడుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన గ్రామపంచాయితీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగి రాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారన్నారు. అనంతరం గ్రామపంచాయితీ కార్మికులు వంటా వార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కాంపాటి శ్రీను, మండల



అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, అఖిల్, ఎల్లయ్య, ఉపేందర్, తిరపయ్య, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకుల సమావేశం

ప్రభాతవార్త, సూర్యాపేట

నేడు పట్టణంలోని జె ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, పట్టణ, మండల, బ్లాక్ అధ్యక్షులు, ఓబిసి నాయకులు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు, రేపు మంచి నీటి సరఫరా బంద్

మోతె, జూలై 9 (ప్రభాతవార్త

కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ పరిధిలో మరమ్మత్తులు చేస్తున్నందున రెండు రోజుల వరకు మోతె మండలంలోని 41 గ్రామాలకు మంచి నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ సబ్ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు గాను పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తగు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు సహక రించాలన్నారు.

## పద్మశాలి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ప్రతిభా పురస్కారాల పంపిణీ

ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలి విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు పద్మశాలి సేవా సమాజ ట్రస్టు అధ్యక్షుడు పెండెం పాండు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పద్మశాలి విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలతో పాటు ప్రతిభ గల పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు నగదు బహుమతులను, వివిధ రంగాల్లో పద్మశాలీలను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని పద్మశాలి సేవా సమాజ ట్రస్టు నందు మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు సన్మానించనున్నట్లు తెలిపారు.

# బీజేపీ సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రధానికె దక్కింది

ఆలేరు, జూలై 9, (ప్రభాతవార్త):

వరంగల్‌లో విజయ సంకల్ప దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన సందర్భంగా సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రధానికే దక్కుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపుతూ అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటవార్పు అయిన భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని మండిపడ్డారు.సీఎం కేసీఆర్ ప్రధాని మోదీ ఢిల్లీలో దోస్తు గల్లీల కుస్తీ చేస్తున్నారని, కేసీఆర్ చేస్తున్నటువంటి స్కాంలను కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని, రానున్న రోజుల్లు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, రాజు, కౌన్సిలర్ చింతలపని సునీత, శ్రీనివాస్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, లోకేష్, రమేష్, జహంగీర్, కుక్ల నర్సింహులు, మల్లెల శ్రీకాంత్, జైన్, వల్లపు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి అండ: మహేందర్‌రెడ్డి

ఆలేరు, జూలై 9, (ప్రభాతవార్త):

కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి అండ నా బలం నా బలగం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టేస్కాబ్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ విస్తృత స్థాయి సమావేశంకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేష్, పట్టణ సెక్రటరీ కుండే సంపత్, బొట్ల పరమేశ్వర్, జింకల రామకృష్ణ, దాసి సంతోష్, కోనాపురం నాగరాజు, భరత్, మదు, రవి, జూకంటి ఉప్పలయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# చల్లమల ఫెక్సీ దహన ప్రయత్నఘటన అవాంఛనీయం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్

మునుగోడు జూలై 09 (ప్రభాతవార్త

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి ఫ్లెక్సీ దహన ప్రయత్నం ఘటన అవాంచనీయమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. అదివారం మండలకేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు ఇచ్చి దళిత బహుజనులను రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేస్తూ చల్లమల కృష్ణారెడ్డి ఫెక్సీని తగలబెట్టడానికి ప్రయత్నించిన ఘటనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుండగులు ఎంతటివారైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ దుర్ఘటనను వెనుకుండి నడిపిస్తున్న కైలాష్ నేతను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. చల్లమల కృష్ణారెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసిఓర్వలేక దళిత బహుజనుల వ్యతిరేకి అంటూ విమర్శించడం పట్ల మీ స్వార్థబుద్ది బయటపడిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎస్సీ, బిసి, సామాజిక వర్గాలకు సంబంధించిన నాయకులకు మండల అధ్యక్ష పదవులను కట్టబెట్టిన ఘనత కృష్ణారెడ్డిదన్నారు. అసలైన దళిత బహుజనుల వ్యతిరేకి పున్న కైలాష్ నేతనే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎరసాని దినేష్, నాయకులు మచ్చపోతుల నరసింహ, బొమ్మగాని అనిల్, పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి మహేష్, పగిళ్ల శ్రీను, రడం వెంకన్న, బోయిపల్లి శ్రీను, జాల చందు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# కరిగిపోతున్న కాలం.....చెదరని స్నేహం

గరిడేపల్లి జూలై 9 (ప్రభాతవార్త

.పూర్వ విద్యార్థులు గడిపిన తీరు అందరిని ఆకట్టుకుందిమండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఆత్మీయసమ్మేళనం అలరించింది..1986 – 87,ఆరవతరగతి, 1990 –91 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు అందరు కలిసి వారంత చదివిన పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసుకున్నారు. ఎన్నో ఏళ్ల అనంతరం కలిసిన చిన్ననాటి మిత్రులు అంతా ఒకేచోటికి రావడంతో కొంతమంది కాస్త భావోద్వేగానికి గురయ్యారు... చిన్నప్పుడు సన్నిహితంగా మెలిగిన వారంతా ముచ్చట్లతో మునిగిపోయారు. ఆటలు ఆడారు...పాటలు పాడారు...క్లాస్‌రూంలో విషయాలను అందరు నెమరేసుకున్నారు. చదువుకున్న నాటి నుంచి నేడు ఉన్న పరిస్థితులపై ఒకరికి ఒకరు మనసువిప్పి తమ మనోభావాలను పంచుకున్నారు. చిన్న నాటి వ్యక్తిగత విషయాలతో పాటు నేడు కుటుంబాలుగా మారిన పరిస్థితులపై చర్చించుకున్నారు. అనంతరం చిన్ననాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనం గా సత్కరించారు. ఉపాధ్యాయుల ఆశిస్సులను తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉల్లాసభరితంగా సాగిన ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య ముగిసింది. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన అప్పటి ఉపాధ్యాయులు రాంమూర్తి, చంద్రారెడ్డితో పాటు ప్రస్తుత హెడ్మాస్టర్ సత్యనా రాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట



వార్త

# మార్పుతోనే దేశం అభివృద్ధి: బీర్ల ఐలయ్య

ఆలేరు, జూలై 9, (ప్రభాతవార్త):



మార్పుతోనే దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట, సాయిగూడెం, మంతపురి శిల్పనాపురం వివిధ గ్రామాల్లో బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచి నీటి క్యాన్లను పంపిణీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ కుక్ల నర్సింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఏ పదవి ఉన్నా లేకపోయిన మీ క్షేమమే కర్తవ్యంగా ముందుకు సాగుతూ ఎవరు ఏ ఆపదలో ఉన్న ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆదుకోవడమే కర్తవ్యంగా బావిస్తున్నానని, కానీ నాపై కొందరు ఓర్వ లేకనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి శాసన సభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, కుక్ల సిద్దులు, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

చందంపేట,9జూలై,(ప్రభాతవార్త):

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని బిజెపి మెర్సా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య డిమాండ్ చేశారు.ఆదివారం చందంపేట మండలంలోని గాగిళ్ళాపూరం గ్రామ పంచాయితీలో ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న నిరుపేద కుటుంబాలకు పార్టీలకు అతీతంగా పక్షపాతం లేకుండా న్యాయంగా లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ,లేని పక్షంలో గృహప్రవేశం చేయిస్తానని బిజెపి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.నిరుపేదలైన వారు వర్షాకాలంలో ఇండ్లులేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9ఏళ్లు పూర్తి అయినా గాగిళ్లాపూర్‌లో ఈ రోజు వరకు డబుల్ బెడ్‌రూంలవద్ద విద్యుత్ ,రోడ్డు, మంచినీటి వసతి, డ్రైనేజి తదితర పనులు పూర్తి కాలేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వం,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ ధోరణి వీడాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికలలోప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వెంకటయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా మహా సౌర యాగం

జాజిరెడ్డిగూడెం 09 (ప్రభాతవార్త



మండల పరిధిలోని తి మ్మాపురం గ్రామం అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూ ర్యనారాయణ దేవాలయంలో ఆది వారం మహాసౌర యాగం ఘన ంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యే కంగా అలంకరించి అభిషే కాలు చేశారు. అనంతరం య జ్ఞశాలలో మహాసౌర యాగం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది

తుర్కపల్లి ప్రభాతవార్త:
తెలంగాణ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని డిసిసిబి ఛైర్మన్, టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్‌లో గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి సుమారు 200 మంది యువకులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని యువకుల అందరికీ సొంత ఖర్చులతో డ్రైవింగ్ లైసెన్సు ఉచితంగా అందజేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యువకులను మోసం చేసిందని, ఒక్క ఉద్యోగ అవకాశం కూడా కల్పించలేదని అన్నారు. యువత సోషల్ మీడియా ద్వారా తెలంగాణ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ, 300 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల నుండి రాష్ట్రానికి ఇచ్చింది ఏం లేదని అన్నారు. రాబోవు కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి గెలుస్తారని అన్నారు. దేశంలో వరి ధాన్యం పండించడంలో రాష్ట్రం స్థానానికి చేరుతుందని అన్నారు. దేశంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, కో ఆప్షన్ రహమత్, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, జిల్లా నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్, టౌన్ యూత్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్, జనరల్ సెక్రటరీ మండల యువత ఎడపల్లి మల్లేష్, ఉపసర్పంచ్ సీతరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని వెంకటేష్, నాయకులు బద్దు నాయక్, బోయిని సత్తయ్య, భూసాని వెంకటేష్, టీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ భరత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలి

గుండాల ప్రభాతవార్త :
మండలంలోని సుద్దాల గ్రామాన్ని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జై గౌడ్ ఉద్యమ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ మధుసూదన్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్‌లు చేశారు. ఆదివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుండాల మండలంలోని సుద్దాల గ్రామం, మండలంలో అతిపెద్ద గ్రామంగా పేరొందిందని, నాటి నుండి నేటి వరకు మండలంలో రెండో అతి పెద్ద గ్రామంగా, అన్ని సౌకర్యాలు ఉన్నాయని, సుద్దాల గ్రామం చుట్టూ దాదాపుగా 12 పల్లెలు కలుపుకుని అతి పెద్ద గ్రామంగా ఉన్న సుద్దాల గ్రామం చుట్టూ గ్రామాన్ని మండలంగా గుర్తించాలన్నారు. గ్రామాలను, చుట్టూ పల్లెలను కలుపుకుని సుద్దాల మండల కేంద్రంగా గుర్తిస్తే అందరికి అనుకూలంగా ఉంటుందని వారు అన్నారు. మండల కేంద్రానికి అనువైన గ్రామం అని, జనాభా, రెవెన్యూ పరంగా అన్ని అనుకూలతలు ఉన్నాయని, గతంలోనే మండల కేంద్రంగా గుర్తించబడే గ్రామాన్ని ఆనాటి పరిస్థితుల వల్ల కాలకపోయిందని, ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకుని నేడు నూతన మండలంగా సుద్దాల గ్రామాన్ని గుర్తించి, ప్రజలకు మరింత చేరువలో పాలన కొనసాగించాలని




ప్రభుత్వ పెద్దలను కోరుతున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఇందులో జాప్యం జరిగిన పెద్ద ఎత్తున అన్ని పార్టీలకు సంబంధించి వ్యక్తులు ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల మండల సలహాదారులు యమగాని గోపాల్, నాయకులు గూడ నారాయణ గౌడ్, కాసం సత్తయ్య, కాసం శ్రీనివాస్, కొత్తపల్లి కృష్ణమూర్తి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా పార్టీని బలోపేతం చేసుకుందాం

తుర్కపల్లి ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేసుకుందామని తుర్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోరెడ్డి జ్యోతిరెడ్డి కోరారు. మండలానికి చెందిన పలువురు ముఖ్యనేతలు తనను ఆదివారం కలిసిన సందర్భంగా జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నిర్వహిస్తానని అన్నారు. మండల కేంద్రంలో పార్టీకి కార్యాలయం ఏర్పాటు చేసుకుందామని అన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండేవిధంగా తగిన ఏర్పాట్లు చేసుకుందామన్నారు. పార్టీ నిర్ణయం, పార్టీ ప్రయోజనమే అంతిమం అని జ్యోతిరెడ్డి అన్నారు. వ్యక్తులుగా పార్టీ నిర్ణయానికి ప్రయోజనం కోసం శాయశక్తులా పని చేస్తానని చెప్పారు. వ్యక్తిగత రాగద్వేషాలు లేకుండా పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. బీఆర్ఎస్ వైఫల్యం మీద, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం మండల స్థాయిలో పోరాడుదామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అన్ని వర్గాలను కలుపుకుని పని చేస్తామని జ్యోతి రెడ్డి చెప్పారు.



## వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:
మండల కేంద్రంలో ఆదివారం అఖిలభారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ బొమ్మ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం సమక్షంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవంతం చేయాలని సంఘ సేవకులు, నాయకులు, కుల పెద్దలు, పద్మ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అన్ని రంగాలలో ఉన్న పద్మశాలి వారందరూ సహకరించి సభను విజయవంతం చేయాలని చెప్పారు. బీసీ కుల వృత్తుల కుటుంబాలలో రూ.లక్ష వరకు పద్మశాలీలకు పథకం వర్తింపచేసేలా కృషి చేయాలని కోరారు. పద్మశాలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడు అడెపు శ్రీశైలంకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:
పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా రాజుపేట పద్మశాలీలు ఆడెపు శ్రీశైలంని ఆదివారం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీల సంక్షేమ అభివృద్ధి కొరకై ప్రభుత్వ సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం బీసీ కులవృత్తుల కుటుంబాలలో రూ.లక్ష పథకాన్ని పద్మశాలీలకు కేటాయించలేకపోయినందున చాలా విచారిస్తున్నామని, పద్మశాలి బంధు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగ జ్ఞానేందర్, చించు నారాయణ, ఆడెపు సత్యం, చిరంజీవులు, పొట్టబత్తిని నరహరి, వెంకటేశం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ మద్దెలమ్మ దేవి బోనాల జాతరలో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పోచంపల్లి పట్టణంలో ఆదివారం పద్మశాలీలు జరుపుతున్న శ్రీ మద్దేలమ్మ దేవి బోనాల జాతర ఉత్సవాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టడం జరిగింది. తదనంతరం వారు గూడూరు నారాయణ రెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు గంజి బస్వలింగం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సిరిపంగి కృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు ఏలె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నోముల గణేష్, కర్నాటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఆదివారం మండల ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఉప్పు సాయి కిరణ్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. నిత్యం విద్యార్థి సమస్యలపై కొట్లాడుతూ, నిత్యం విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి నగర వైస్ ప్రెసిడెంట్ కందుకూరి వేణు, కట్కూరి గణేష్, సంయుక్త కార్యదర్శి లోకుల మధుకిరణ్, ఎస్ఎఫ్ఎస్ ఇంచార్జి బానోత్ సాయిరాం, దిరావత్ ప్రకాష్, చిలుగూరి అనిల్‌కుమార్, నితిన్, కృష్ణ, రాజు, భాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

వలిగొండ ప్రభాతవార్త:



విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని అరూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరపల్లి చెంద్రయ్య రోజువారిగా గేదెను మేపడానికి కొట్టుక వచ్చి సాయంకాలం తిరిగి ఇంటికి వెళ్లే సక్రమంలో విద్యుత్ వైర్లు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన బర్రె విలువ సుమారుగా రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# మండలంలో లఘుచిత్రం టీం షూటింగ్



**భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**
తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి, ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య(ఆంధ్ర)ల సంయుక్త సహకారంతో నాటి నుండి నేటి వరకు గల బ్రాహ్మణ కుటుంబ వ్యవస్థపై చక్కటి లఘుచిత్రాన్ని మణిశర్మ ఫిల్మ్ పతాకంపై కొల్లూరి రవికిరణ్ శర్మ నిర్మాణ సారధ్యంలో పిసి ఆదిత్య దర్శకత్వంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు పూర్తి సహాయ సహకారాలతో తరం(ది జనరేషన్) అనే పేరుతో లఘు చిత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో, భూదాన్ పోచంపల్లి మండలం, జిబ్లక్ పల్లి గ్రామంలోని పోచంపల్లి రమణారావు ఇంటివద్ద, గ్రామ పరిసర ప్రాంతాలలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ లఘు చిత్రంలో నాయకునిగా దుర్భాకుల సాయి, మిగిలిన పాత్రాలలో రవికిరణ్, వెల్లాల మధుసూదన శర్మ, శ్రీనిధి రఘు, అయ్యప్ప, కలసపాటి లక్ష్మీనారాయణ, కౌస్తుభ్ స్రవంతి, హర్షిత, రమణ తదితరులు నటిస్తున్న ఈ కార్యక్రమానికి అతిధులుగా జిబ్లక్ పల్లి గ్రామ సర్పంచ్ చిన్న లచ్చిలింగ స్వామి, ఉపసర్పంచ్ ఆర్ల లింగ స్వామి, వార్డు సభ్యులు ముమ్మిడి నరసింహాచారిల సమక్షంలో శివునకు పూజ చేసి షూటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రమాకుమార్ దేష్ముఖ్, మంత్రి సునీల్‌లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదు

**రామన్నపేట, జూలై9 ప్రభాతవార్త**
ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాము పిలుపునిచ్చారు. కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారానికి నాలుగో రోజుకు చేరగా వంటా వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీరోజూ వీధులన్నీ శుభ్రం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికలకు కనీ వేతన ంగా 21వేల రూపాయలను ఇవ్వాలని, గ్రామాలలో ఏళ్ళ తరబడి విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా వారిని విస్మరించడం సరైన పద్ధతి కాదన్నారు. జి.వో 60 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే అందివ్వాలని, మల్టీపర్పస్ విధానంతో సిబ్బంది పనిచేయలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడ్తున్న సమ్మెకు ప్రభుత్వం దిగిరాకపోతే పాలకవర్గాన్ని ప్రతిఘటించి తీరుతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో బందెల భిక్షం, శుభకోటి శ్రీనివాస్‌చారి, జింక లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగ సైదులు, ఎం.డి బాబు, పాలెం స్వామి, తుంగ యాదగిరి, మెండె లావణ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న జేఏసీ దీక్షలు

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని రాఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం 334వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, చల్లురిచిన్న పోచయ్య, నర్సింహులు, శ్యామల భాస్కర్, ఎలాంగందుల శ్రీనివాస్, బందరి రాజు, గోలుసుల శ్రీనివాస్, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రవాంత్, గోళికిరణ్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, ఎండి.హుస్సేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జేఏసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## లంబాడీలను రాజకీయంగా అణచివేస్తే ఊరుకోం

**రాజాపేట ప్రభాతవార్త:**
లంబాడీ నాయకులను రాజకీయంగా అనిచివేయాలని చూస్తే సహించేది లేదని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గం 8 మండలాలలో తుర్కపల్లి మండలం లంబాడీలు అత్యంత జనాభా గల మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒక గిరిజన కులానికి చెందిన వారు ఉంటే ఓర్వలేక ఆ మండల లంబాడీలపై



స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే అధ్యక్ష పధవి నుండి తప్పించి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారుని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు కలిసి అధ్యక్ష పదవి తిరిగి లంబాడీలకు ఇవ్వకపోతే కన్న తల్లీ లాంటిది అనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి రేపు జరగబోయే ఎన్నికల్లో లంబాడీ హక్కుల పోరాట సమితి తరపున రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు.

## గాయపడిన బిజేపీ కార్యకర్తకు సహాయం సమకూర్చిన జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్‌రావు

**వలిగొండ ప్రభాతవార్త:**



శనివారం వరంగల్‌లో జరిగిన బీజేపీ భారీ బహిరంగ సభకు వెళుతుండగా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గొలనుకొండ ప్రభాకర్ కార్యకర్తలకు ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ వరంగల్ గేట్ దగ్గర తలకు గాయం జరిగింది. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్‌రావు సౌజన్యంతో సమకూర్చిన రూ.10వలే వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, కణతాల అశోక్‌రెడ్డి, రాచకొండ కృష్ణ, మారోజు అనిల్‌కుమార్, బోడిగే ఆనంద్, వెలిమినేటి వెంకటేష్, రేగురి అమరేందర్, మైసోళ్ళ మత్స్యగిరి, బుంగమట్ల బుచ్చయ్య తదితదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా



**గుండాల ప్రభాతవార్త:**
గుండాల మండల కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మి, తెలంగాణ ఉద్యమ కారుడు, భారాస జిల్లా సీనియర్ నాయకులు చిందం ప్రకాష్, భారాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2001 నాటి పార్టీ ఆవిర్భావంనుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా మలిధవ ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని పార్టీలో మండల సీనియర్ నాయకునిగా 2014 ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కృషి చేశానని, ప్రస్తుతం పార్టీలో తనకు సరైన గౌరవం దక్కడం లేదని ఏకపక్ష ధోరణి వ్యవహరిస్తున్నారని, మానసిక క్షోభకు గురై పార్టీకి రాజీనామా చేశామని తన లేఖలో పేర్కొన్నారు.

## నూతనకల్ ఎస్ఐగా నరేష్

**నూతనకల్ 09 ప్రభాతవార్త**



నూతనకల్ ఎస్ఐగా సిహెచ్.న రేష్ ఆదివారం నియమితులయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రసాద్ తిరుమలగిరికి బదిలీ అయ్యారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ నూతనకల్ ఎస్ఐగా నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతానని ప్రజాప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు అర్వపల్లిలో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం గజ మాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు బైరబోయిన సైదులు, వీరపాపయ్య, కరుణకుమార్, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలోఘనంగా జన్మదిన వేడుకలు

**నూతనకల్ 09 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు నూతనకల్‌లో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం గజ మాలతో వారిని ఘనంగా సన్మానించారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది కుటుంబాలకు న్యాయం చేయాలి

*మేళ్ళచెరువు జూలై 9 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 4వరోజు మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె శిబిరంలో గ్రామపంచాయితీల ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు పసుపులేటి మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో పని చేస్తున్న సిబ్బంది, పారిశుద్ధ్య కార్మిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. గ్రామపంచాయితీలలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే సదుపాయాలన్నీ గ్రామపంచాయితీల సిబ్బ ందికి ఇవ్వాలని కోరారు. అర్హత గల వారికి సహాయ కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియామకం చేయాలని అన్నారు. ప్రతినిత్యం గ్రామపంచాయితీల సిబ ్బంది గ్రామాల అభివృద్ధికి, గ్రామాల పరిశుభ్రతకు నిరంతరం కృషి చేస్తూ హరితహారం, చెట్ల పెంపకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వంలో అనేక శాఖల ఉద్యోగులకు ముఖ్యమంత్రి కెసి ఆర్ మేలు చేశారని, అదేవిధంగా గ్రామపంచాయితీ




ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. ఈ సమ్మె శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, సంకూరు శ్రీనివాసరావు, జనిగె వెంకటేశ్వరు ్లు, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చల మల వెంకటేశ్వర్లు కాశీనాథం, వీరయ ్య, సైదా, మోషయ్య, నాగేశ్వరరావు, కోటయ ్య, నాగిరెడ్డి మరియమ్మ, జ్యో తి, రాణి, భూలక్ష్మి, దేవకర్ణ, వనితతోపాటు అన్ని గ్రామాల గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

---

# క్రైస్తవులకు స్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలి

## - బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్

*నేరేడుచర్లటౌన్ జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్లలోని దుబ్బులపై క్రైస్తవ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ సూర్యపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం దిర్శించర్లలో మాట్లాడుతూ దిర్శించర్లలో క్రైస్తవులకు సమాధి చేయడానికి సరైన స్థలం లేక ఎన్‌ఎస్‌పి కాలువ పక్కన పెట్టడం జరుగుతుందన్నారు. దిర్శించర్ల రెవిన్యూ పరిధిలోని 352 సర్వే.నెంలో అసైన్డ్ భూమి ఉందని శాసనసభ ్యలు శానంపూడి సైదిరెడ్డి, తహసిల్దార్లు పరిశీలించి ఒక ఎకరం భూమి స్మశాన వాటిక కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, పాస్టర్ మాగంటి సురేష్,



నాయకులు నన్నపంగ హరీష్‌రావు, శ్రీకాంత్, బొమ్మనబోయిన ఎల్లయ్య, బుడిగ శ్రీనివాస్, సోమయ ్య, చలపతి, కుంటిగోర్ల సైదులు, బుడిగబోయిన వెంకన్న, మేకల అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## - కొనసాగుతున్న కార్మికుల సమ్మె

*నల్లగొండటౌన్ జూలై 9 ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం రూ.21,000లు ఇస్తూ పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆల్ పమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంతెలంగాణ గ్రామపంచాయితీ కార్మిక సంఘాల జెఏసి పిలుపు మేరకు నల్లగొండ ఎంపిడివో కార్యాలయం ముందుజరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 4వరోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ ్య మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా రూ.8,500లు వేతనం నిర్ణయించిన ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి ఎంతో మంది కార్మికులను బలిగొన్నదన్నారు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తమ నా ్యయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి పంచాయితీ సెక్రటరీదాకా అనేకమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించని నేపథ్యంలో సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. చట్టప్రకారం నోటీసులిచ్చి సమ్మెలో ఉన్న కార్మికులు, అధికారులు, అధికార పార్టీ ఎమె ్మలే ్యలు బెదిరింపులకు పాల ్పడటం సిగ్గుచేటన్నారు. తొలగిస్తామని బెదిరిస్తున్న సర్పంచ్‌లు,ఎమ్మెల్యేలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చిపోతారని కానీ గ్రామపంచాయితీ కార్మికులు 35 సంవత్సరాలు అక్కడే పని చేస్తారని గుర్తుంచుకోవాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు హమాలీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ప్రజలు, ప్రజాతంత్రవాదులు మద్దతుతెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.




తక్షణమే ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించని ఎడల గ్రామపంచాయితీ కార్మికుల పోరాటానికి ప్రత ్యక్షంగా పాల్గొని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతామనిహెచ్చరించారు. కల్లుగీత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి, తాపీ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సాగర్ల మల్లయ్యలుపాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ, తెలంగాణ గ్రామపంచాయితీ కార్మిక సంఘాల జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక వినోద్‌కుమార్, కాశీమల్ల రాములు, ఇరిగి ఎల్లేష్,నాయకులు వడ్డె పల్లి యాదయ్య, చింతకింది భద్రయ ్య, దున్న అనిల్‌కుమార్, చింత నాగయ్య, పెరిక రాంబాబు, బక్కతోళ్ల మల్లయ ్య, పెరిక కళావతి, చింత నవనీత, తీగల భాగ్యమ్మ, ముప్పిడి వెంకటయ్య, కొత్తపల్లి ఎల్లయ ్య, నిర్మల, పవన్, వెంకన్న, రాములు, మహేష్, అండాలు, మైలపాక భారతమ్మ తదితరులు

---

# మునాసకు ఘనంగా సన్మానం

*నల్లగొండటౌన్ జూలై 9 ప్రభాతవార్త*

తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షునిగా నల్లగొండపట్టణ కేంద్రానికి చెందిన మునాస ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో బిసి సంక్షేమ సంఘం,ఉద్యోగుల సంఘం, యువజన సంఘం, మహిళ సంఘం, గంగపుత్రల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ, ఉద్యోగుల సంఘం అధ్యక్షులువంగూరు నారాయణయాదవ్, సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, కార్యదర్శి కర్నాటి యాదగిరి, యువజన సంఘ టౌన్ ప్రెసిడెంట్ చెరుపల్లి సదాశివ, మహిళ సంఘ మండల అధ్య క్షురాలు దుర్గ, ప్రధాన కార్యదర్శి భరత్, కల్లూరు సత్యం గౌడ్, బక్కతట్ల వెంకన ్నయాదవ్, వడ్డెబో యిన వెంకటరామకృష్ణ, అంబటి శివ, అఖిల, కృష్ణ, గజంరాజు, మండల లింగ ్యయాదవ్, విజయ్, చిలుకూరి



శ్రీను, సొల్లేటి రవీం ద్రాచారి, రుద్ర లక్ష్మినారాయణ, కవి, రచయిత మోత్కూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## హుజూర్ నగర్




# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నేరేడుచర్లరూరల్ జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-1990లో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విదా ్యర్థుల సమ్మేళనాన్ని అపూర్వంగా జరుపుకున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులు చదివి అనంతరం జీవనయానంలో వేరు వేరు ప్రాంతాల్లో స్థిరపడి న వారు ఈరోజు పాఠశాలకు తమ తమ కుటుంబాలతోవచ్చి చిన్ననాటి తమ తరగతులను పరిశీలించి తమ స్నేహా లను, తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందోత్సాహాలతో గడిపారు. అపుడు విద్య బోధించిన గురువులను ఈ స ందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, అప్పటి ఉపాధ్యాయులు గుంటి జానకి రామయ్య, చింతోజు సుబ్రహ్మణ్యం, వల్లాల అచ ్చయ ్య, పరందాం, తండు యాదయ ్య,మాతంగి సోములు, అంబటి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు తురక వెంకటేశ్వర్లు, అరవిందచారి, ఉడత వెంకట్,సి.వెంకటరత్నం, చిదురాళ్ల భాస్కర్, టి.రాము, సిహెచ్.వెంకటరెడ్డి, సాధం శ్రీను, రామకృష్ణారెడ్డి,పంగ గురవయ ్య, రంగమ్మ, వసంత, భాగ్యమ్మ, శోభ, నాగలక్ష్మి, నారాయణమ్మ, అనసూయ పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

*మేళ్ళచెరువు జూలై 9 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం సకాలంలో వరా ్షలు కురవాలని, పాడిపంటలు పుష ్కలంగా లభించాలని కోరుతూ గ్రామ దేవతలందరికీ 1,001 బిందెలతో జలాభిషేకం, విశేష అర్చనలు శాస్త్రోక్తంగా ఘనంగా జరిగాయి. ముత్యాలమ్మ తల్లికి, గ్రామ దేవతలందరికీ వర్షాల కోసం ప్రతే ్యక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, ప్రసాదాచారు ్యలు,మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

*రామన్నపేట, జూలై9 ప్రభాతవార్త*

పద్మశాలీలు కుల సమాజాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అన్ని రంగాల్లో ముందుండాలని అఖిల భారత పద్మశాలి సంఘం యాదాద్రి-భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శాశ్వత సభ్యత్వం పొందడానికి కేవలం 10రూపాయలను చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని, పద్మశాలీలను బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడ్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురికి సభ్యత్వాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొంగరి జానయ్య, జిల్లా కార్యదర్శి రవ్వ పాండు, సిరిపురం గ్రామసంఘం అద్యక్షులు జెల్లా శ్రీనివాస్, కుంకుడుపాముల అద్యక్షులు బోగ భద్రయ్య, మిర్యాల శ్యాంసుందర్, కర్నాటి నరేష్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి:ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి





**తిప్పర్తి, జులై 8, ప్రభాతవార్త:**
నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మ గూడెం, ఇండ్లూరు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ప్రారంభించారు. అద్దంకి హైవే నుండి తిప్పలమ్మగూడెం వరకు పంచాయితీరాజ్ రూ. 17.40లక్షల వ్యయంతో బీటి రెన్యువల్ రోడ్డును, ఎఫ్‌డిఆర్ రూ. 20లక్షల వ్యయంతో కల్వర్లు పనులను ప్రారంభించారు. అనంతరం ఇండ్లూరులో ఇండ్లూరు నుండి చందనపల్లి వరకు రూ. 4.34కోట్ల వ్యయంతో ఆర్‌అండ్‌బి బిటి రోడ్డు రెన్యువల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఇండ్లూర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 20ఏళ్ళుగా గత పాలకుల చేతిలో నిర్లక్ష్యాన్ని గురికాబడిన నల్లగొండ నియోజకవర్గం ఇచ్చిన మాట ప్రకారం కెసిఆర్ నల్లగొండ నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని రూ. 1150కోట్ల వ్యయంతో నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నారని అనేక అభివృద్ధి కార్యక్రమాలు నేడు నల్లగొండలో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకుంటున్నాయని గతంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ప్రజా ప్రతినిధులు ప్రజలు ఇండ్లూర్ చందనపల్లి రోడ్డు అధ్వానంగా మారిందని వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమకు తెలియజేసిన వెంటనే ఈ రోడ్డు బిటి రెన్యూవల్ కొరకు మంత్రితో మాట్లాడి రూ. 4.34కోట్లు మంజూరు చేయిస్తామని, అలాగే మోత్కూరు నుండి సందెనపల్లి వరకు డబుల్‌రోడ్డుకు కూడా ప్రయత్నం చేస్తామని దీంతో అనేక గ్రామాలకు లింకు రోడ్ సౌకర్యం ఏర్పడి ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికే మామిడాల గోదావరిగూడెం వాగుపై నాలుగున్నర కోట్లతో బ్రిడ్జి పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. ఇండ్లూరు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ కొరకు పదిలక్షలు సిడిపి నిధులను మంజూరు చేస్తమని తిప్పలమ్మగూడెంలో కూడా సిసి రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మండల రైతు బంధు కమిటి కోఆర్డినేటర్ ముత్తినేని శ్యాంసుందర్, నాయకులు లొడంగి గోవర్థన్, వల్లపురెడ్డి కోటిరెడ్డి, గుండా సత్యనారాయణ, వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దొంతమ్ ఇంద్రసేనారెడ్డి, వైస్ సింగిల్ విండో చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, ఎంపిటిసి సందీప్‌రెడ్డి, సర్పంచ్‌లు రొట్టెల రమేష్, మార్త శ్రీదేవి, సైదులు, ఎస్‌కె మోయిజ్, బత్తిని పురుషోత్తం, కోన జానయ్య, వల్లపుభట్ల ప్రవీణ్ కుమార్, పూజర్ల ఆదిలక్ష్మి, మండలపార్టీ కార్యదర్శి వనపర్త నాగేశ్వర్‌ఆరవు, నాయకులు రామచంద్రు, యాదగిరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొండ్రస్వరూప, కొమ్మగిరి, జంగా రవీందర్, చింత శ్రీనివాస్‌రెడ్డి, లవిశెట్టి రవి,గ్రామశాఖ అధ్యక్షులు గుండబోయిన సైదులు, గడ్డమీద గురవయ్య, కొల్లు నాగయ్య, రామకృష్ణ, రాగి మురళి, గడుగోజు సత్య నారాయణ, తదితరులు వెంట ఉన్నారు.

# మరుపురాని మహానేత వైఎస్ఆర్

**తిప్పర్తి, జులై 8, ప్రభాతవార్త:**
తిప్పర్తిలోని సిలార్‌మియాగూడెంలో దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖం రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. నల్లగొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసిన మహా నాయకుడు డా. వైఎస్ఆర్. అతి చిన్న వయసులోనే పిసిసి అధ్యక్షు నిగా వ్యవహరిస్తూ అధికార పదవులు లేకున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉన్న నికార్స్ అయిన నాయకుడు. 2004లో జరగిన ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు



కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఏర్పడడానికి అలుపెరుగని కృషి చేసిన వ్యక్తి. రాహుల్‌గాంధీ భవిష్యత్తు ప్రధానంగా చేయాలని కలలు కన్న నాయకులు రాజశేఖర్‌రెడ్డి. ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి క్షణం క్షణం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డ రాజనీతిజ్ఞుడు. విద్యుత్ బకాయిల రద్దు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ, 108 సేవలు, కేంద్ర విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజురియింబర్స్‌మెంట్, ముస్లీం మైనార్టీల కోసం రిజర్వేషన్లు, వృద్దులకు పెన్షను వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మహా నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా పాదూరి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాద్రి పాలెం సర్పంచ్ దొంతినేని సౌజన్య తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, ఎంపిటిసిలు పల్లె ఎల్లయ్య, బత్తిని మట్టయ్య, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు కొమ్ము వెంకన్న, మామిడాల సర్పంచ్ నాగమణి అంబేద్కర్, మాజీ సర్పంచ్ శౌరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, ఎస్.కె అలీ,తండు సతీష్‌గౌడ్, గోనే కరుణాకర్, గౌస్, బాలు, రాము, గుండగోని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్

**చిట్యాల రూరల్, జూలై 8 ప్రభాతవార్త**
పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య మంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ సందర భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శిరబోయిన శ్రీనాథ్ యాదవ్, ఓబిసి, మైనార్టీ సెల్ ఎండి జావేద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి శ్రీనివాస్, బుట్టి పెంటయ్య, పల్లె మల్లేష్, మహంకాళి లింగయ్య, మేడి యాదయ్య, గోలి శంకరయ్య, ఆదిపల్లి యాదయ్య, సుంకరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఎరసానిగూడెంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**కట్టంగూర్, జూలై 8 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వ అదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు,తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికులకు మండలంలోని ఎరసానిగూడెంలో శనివారం ఎరసానిగూడెంలో నల్గొండ లేబర్ ఆఫిస్ అధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి)హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈక్యాంపులో రూ.15వేలకుపైగా విలువైన మందులను పంపిణీ చేసి ఉచితంగా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్‌సి హెల్త్‌కేర్ డాక్టర్ పవన్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఎస్‌సి జిల్లా కోఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, జిల్లా క్యాంపు కోఆర్డినేటర్ బండారు శంకరయ్య, మక్కపల్లి మధు,గ్రామ సర్పంచ్ వినోద శేఖరరెడ్డి, సత్యనారాయణచారి, బి.రాజు, వి.శేఖర్, శిరీష పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**దేవరకొండ,8జులై,ప్రభాతవార్త:**



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ దేవరకొండ నియోజకవర్గంలోని 86మందికి రూ.24.50 లక్షలు సిఎం సహాయనిధినుండి మంజూరు అయిన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, పొన్నబోయిన సైదులు, కుంభం శ్రీశైలం గౌడ్,శీలం శేఖర్‌రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,ఇలియస్ పటేల్, స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకులాల కళాశాలలో స్పాట్ అడ్మిషన్

**దేవరకొండ,8జులై,ప్రభాతవార్త:**



మండలంలోని కొండభీమనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోఉన్న పెంచికల్ పహాడ్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉమా సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతిలో ఉత్తీర్ణులై గిరిజన విద్యార్థినిలకు ఈ నెల 10న మిర్యాలగూడలోని పాత శివాని స్కూల్లో గిరిజన సంక్షేమ గురుకులాల బాలికల పాఠశాలలో గిరిజన బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించ నున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఉదయం 10గంటలకు ప్రారంభం అయ్యే స్పాట్ అడ్మిషన్‌లకు వచ్చే గిరిజన విద్యార్థినిలు తమ ఒరిజినల్ టిసి,మెమో,కుల,ఆదాయ ధ్రువీకరణపత్రాలు,ఆధార్ జీరాక్స్‌లతో పాటు 3కలర్ పాస్‌పోర్టుసైజ్ ఫోటోలతో హాజరు కావాలని సూచించారు.

# బీజేపీ బడా జూట పార్టీ

## -ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

**రాజాపేట ప్రభాతవార్త:** వబీజేపీ అంటే బడా జూట పార్టీ నఅఇ వరంగల్ ప్రధాని మోడీ సభతో మరోసారి రుజువైందని ఆయన ప్రసంగం నిరూపించిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపేటలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారంటే కొత్తగా ఏమైనా చెప్తారు ఏమో అని ఎదురుచూసిన జూట పాఊర్ట నాయకులకు నిరాశే మిగిలిందన్నారు. ఒక్క వరం కూడా ఇచ్చి పోకుండా ఆయన ప్రసంగం అంతా కూడా పార్టీని విమర్శించే తీరుగా తప్ప, ప్రజలకు ఉపయోగపడే విధంగా గానీ, కనీసం పార్టీ నేతలు సగర్వంగా చెప్పుకునే విషయాలు గానీ, ఒక్కటంటే ఒక్కటి లేక పోగా నోటికొచ్చినట్టు మాట్లాడారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ఇప్పుడు బిఆర్‌ఎస్ పార్టీ నేతలంతా కూడా గట్టిగా చెప్పుకునే అవకాశం కూడా వచ్చిందని అన్నారు. ప్రధానమంత్రి హోదాలో ఉండి అబద్ధాలు ఆడడం 9 ఏళ్ల క్రితం ఇచ్చిన మాటని ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం, విభజన హామీలల్లో ఒకటి కూడా అమలు చేయకపోవడం, బీజేపీ ఇతర పార్టీలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను బీజేపేతర పార్టీలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూల దోయడం, తమ పార్టీల ప్రభుత్వాలను తీసుకురావడం, ఇతర పార్టీలు లొంగకపోతే వాళ్ల మీద కేసులు పెట్టడం, ఐటి దాడులు చేయించడం పరిపాటిగా మారిపోయిన నరేంద్ర మోడీకి ప్రజలకు చేకూరే ప్రయోజనాల గురించి ఒక్కటంటే ఒకటి చెప్పలేదన్నారు. వరంగల్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పిన నరేంద్ర మోడీ మరి వరంగల్‌కు ఇవ్వాల్సిన రైల్వే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు ఎందుకు తీసుకెళ్లారో సమాధానం చెప్పాలని, వరంగల్‌లో రాణి రుద్రమదేవి పరాక్రమం సమ్మక్క, సారక్కల పౌరుషం భద్రకాళి అమ్మవారు అంటూ గొప్ప గొప్ప మాటలు మాట్లాడిన నరేంద్ర మోడీకి రేపు ఎన్నికలలో వరంగల్ పౌరుషం ఎట్లా ఉంటదో తప్పకుండా చవిచూస్తారని, నిన్న మొన్నటి వరకు కొండెక్కి మాట్లాడిన రాష్ట్ర బీజేపీ పార్టీ నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామంటూ ఈ తెలంగాణ భారత దేశంలో భాగమే అయినప్పటికీ తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా విషయంలో మీ వైఖరి ఏమిటి, ఆనవాయితీగా రావాల్సిన నిధులను కూడా రాబట్టలేని మీ నాయకత్వాన్ని ప్రజలు ఏ విధంగా నమ్ముతారని, కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మాలను గవర్నర్ ఆమోదించకోతే విద్యార్థులు రోడ్డు మీద పడితే కూడా వారి భవిష్యత్తు మాకు అవసరం లేదని మీ బావన ఉన్నట్టుగా కనిపిస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. అనేక వేల మంది విద్యార్థులు, గవర్నర్ తొక్కి పట్టిన ఫైల్‌ల వల్ల విద్యార్థులు రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చిందని, ఒక సంవత్సరకాలం వృధా అవుతోందన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల భవిష్యత్తు మరింత ఇబ్బందుల్లోకి నెట్టు వేసే విధానం ఉందన్నారు. అటువంటి బాధ ఇవేని బీజేపీ నాయకులకు పట్టవా అని సూటిగా ప్రశ్నించారు. స్వయంగా నరేంద్ర మోడీ అబద్ధాలు మాట్లాడుతూ ఉంటే ఏమని ప్రచారం చేసుకుంటారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ సాధించుకున్న పార్టీకే న్యాయం చేసుకునే సత్తా ఉంటుందని ప్రజలు నమ్ముతున్నారని వివరించారు. ముఖ్యంగా బీజేపీ పార్టీ ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతూ.. మనగడ సాధిస్తుంది అని అన్నారు. ప్రగతి సాధిస్తుంది శిశు మరణాలు తగ్గినవి, మాత శిశు మరణాలు తగ్గినై స్వచ్ఛత పెరిగింది. ఇంటింటికి మంచినీరు పథకం బాగుందని, పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు మెచ్చుకుంటూ గల్లీలోకి వస్తే వెక్కిరిస్తూ ఉంటుందన్నారు. మీరు ఎంత జూట నాయకులో ప్రజాలకు అర్థమౌతుందని బీజేపీని విమర్శించారు. దేశములో జిడిపి రేట్ పడిపోయిందని, దేశం అప్పుల ఉబిలో కూరుకుపోయిందని, 60 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వాలు అభివృద్ధి కోసం 57 వేల కోట్లు అప్పులు తీసుకువస్తే గడిచిన తొమ్మిది ఏండ్లలో బీజేపీ ప్రభుత్వం 100 లక్షల కోట్ల అప్పులు తెచ్చిందన్నారు. ప్రజలపై ఆ భారం నెట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపైన కేంద్ర ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని, రాష్ట్ర విభజన హామీలను తుంగలో కేంద్ర ప్రభుత్వం తొక్కిందని అన్నారు. అన్యాయంగా సిలేరు పవర్ ప్రాజెక్టు, ఏడు మండలాలను ఆంధ్రలో కలిపారని, రాష్ట్రానికి ఇస్తాను అన్న రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదని, ఈ మధ్య కాలంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాలు మోడీ పాలనకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన వలనే రైల్ ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇటీవల జరిగిన రైల్ ప్రమాదంలో సుమారు 300 మందిని కేంద్రం పొట్టనపెట్టుకుందన్నారు. బీజేపీ పార్టీ మతతత్వ పార్టీ, బిఆర్‌ఎస్ పార్టీ లౌకికవాద పార్టీ కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందిళ భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్‌రెడ్డి, పిఎసిసెస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎర్రగోకుల జస్వంత్, ఎర్రగోకుల రాజు, రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి పాఠశాలల్లో గ్రంధాలయ వారోత్సవాలు

## నేటి నుండి 15 వరకు నిర్వహణ

**చిట్యాల రూరల్, జూలై 9 ప్రభాతవార్త :** 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం పెంపొందించి వారు స్వయం పాఠకులుగా మార్చాలనే లక్ష్యంతో గత నెల జూన్ 26వ తేదీ నుండి జూలై 31 వరకు పఠనోత్సవాన్ని కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అన్ని పాఠశాలల్లో ఈ నెల 10 నుండి 15వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో వీటిని పక్కాగా నిర్వహించి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వీటి నిర్వహణ తీరును తొలిమెట్టు మండల నోడల్ అధికారులు పర్యవేక్షించనున్నారు.

### కార్యక్రమ నిర్వహణ ఇలా...

నేడు పఠనోత్సవం గ్రంధాలయ వారోత్సవాలు సూచిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. పఠన విశిష్టతపై ప్రముఖ వ్యక్తితో విద్యార్థులకు అవగాహన కల్పించి పఠనం చేయించాలి. మిగతా నాలుగు రోజుల కార్యక్రమాలను వివరించాలి. 11వ తేదీన ఇంటింటికి ర్యాలీగా వెళ్లి తల్లిదండ్రులకు పుస్తక పఠనావశ్యకత గురించి తెలియజేయాలి. 12, 13 తేదీల్లో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు దాతల నుండి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు సేకరించి గ్రంధాలయంలో అందుబాటులో ఉంచాలి. 14న పఠన సామాగ్రి అభివృద్ధి విద్యార్థులతో వివిధ దినపత్రికల్లో వచ్చే కథనాలు, కార్టూన్స్, పజిల్స్ తదితర అంశాలు కట్ చేసి అట్టలపై అతికించి రీడింగ్ కార్డ్సు తయారు చేయించాలి. ఒక్కో పాఠశాలకు వంద చొప్పున స్వయం అభ్యసన సామాగ్రి తయారు చేయించి అందుబాటులో ఉంచాలి. 15న తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి అందులో విద్యార్థు లతో పుస్తక పఠనం చేయించాలి. పఠన పోటీల్లో భాగంగా పిల్లలతో కథలు చదివించడం, పుస్తక సమీక్ష, సొంతంగా కథలు చెప్పడం వంటివి చేయిం చాలి. వేగంగా తప్పులు లేకుండా చదివే అంశంలో సైతం పోటీలు నిర్వహించాలి.

# మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు

## 17న జిల్లా సదస్సు -కార్మిక సంఘాల నేతలు



**నల్లగొండటౌన్ జూలై 9 ప్రభాతవార్త :** బిజెపి నాయకత్వంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు నిర్వహిస్తున్న దేశవ్యాప్త పోరాటాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటియు, ఐఎన్‌టియుసి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మి నారాయణ, అంబటి సోమన్న, బిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఆచారి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహాలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆల్ ట్రేడ్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశం స్థానికఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేం ద్ర మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికవర్గాన్ని బానిసలుగా మార్చే కుట్ర చేసు ్తందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థలకు అప ్పనంగా ధారాదత్తం చేస్తుందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడానికి తెచ్చిన నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఇదేనా మీరు చెప్పే అచ్చేదిన్ అని ప్రశ్నించారు. స్కీములలో పని చేస్తున్న కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని, అసంఘటితరంగ కార్మికులకు వేల్ఫేర్ బోర్డులు ఏరా ్పటు చేయాలని కోరారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం ఎన్నడు లేనంతగా పెరిగిందని, ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ప్రజా పంపిణీ వ్యవస్థను, ఎన్‌ఆర్‌ఈజిఎస్‌ను మరింత బలోపేతం చేయాల్సి కూడా నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కారో ్పరేట్లకు అప్పజెప్పే పనిలోబిజీ అయిందన్నారు. ఈ విధానాలపై దేశవ్యాప్తంగా పోరాట ప్రచార క్యాంప్‌ను కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఇందులో భాగంగా ఈనెల 17న ఆల్ ట్రేడ్ యూనియన్ నల్లగొండ జిల్లా సదస్సు నిర్వహించి పోరాట కార్యాచరణ ప్రకటించి గ్రామస్థాయి వరకుప్రచార క్యాంపెయిన్ చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఇరువర్గీయుల కుమ్ములాట

- చల్లమల ఫ్లెక్సీతో శవయాత్ర నిర్వహించిన కైలాష్ అనుచరులు
- అడ్డుకున్న చల్లమల వర్గీయులు



**మునుగోడు జూలై 09 ప్రభాతవార్త :** మునుగోడు కాంగ్రెస్ పార్టీలో ఇరు వర్గీయుల కుమ్ములాట మొదలైంది. రెండు మూడు రోజుల క్రితం గాంధీభవన్ ముందు మాజీ ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి ధర్నా నిర్వహిస్తూ మునుగోడు నియోజకవర్గంలో మండల అధ్యక్షుల పదవులను చల్లమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ కోవర్టులకు ఇచ్చారని బహిరంగంగా ఆరోపించిన విషయం విదితమే. ఈ విషయమై మునుగోడు మండలకేంద్రంలో పార్టీ కారా ్యలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మేము నిబద్ధత గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం 30 సంవత్స రాలుగా కష్టపడుతు పని చేస్తున్నా మాపై కోవర్టులని ముద్ర వేయడం సమంజసం కాదని పాల్వాయి స్రవంతిని మండల కాంగ్రెస్‌పార్టీ అధ ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశాన్ని వేదికగా చేసుకొని మండల కేంద్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చపోతుల నర్సింహ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌ను దళిత బహుజనుల వ్యతిరేకి అంటూ మునుగోడులో ఓటు హాకు ్కలేదని, కనీసం 10 ఓట్లు కూడా పడని వ్యక్తి అని విమర్శించారు. అలాగే పున్న కైలాస్‌ను నమ్మవద్దు అతనికి దూరంగా ఉండమంటూ పాల్వాయి స్రవంతికి హితవు పలికాడు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి ఉద్ధేశ్యపూర్వకంగా మా బహుజన నేతపై అనుచిత వ్యాఖ్యలు చేయిస్తావంటూ పున్న కైలాస్ నేత వర్గీయులు ఆగ్రహించారు. ఈ వ్యాఖ్యలకు నిరసిస్తూ పున్న కైలాస్ నేత వర్గీయులు చల్లమల కృష్ణారెడ్డి దళిత బహుజనుల వ్యతిరేకి అంటూ డప్పుచప్పుళ్లతో ఆదివారం చల్లమల ఫ్లెక్సీతో శవయా త్ర నిర్వహించి మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేసిన క్రమంలో చల్లమల వర్గీయులు అడ్డుకున్నారు. ఒక్కసారిగా మునుగోడు రణరంగంగా మారింది. ఇరు వర్గీయుల మద్య తోపులాటలు, కుమ్ములాటలు జరిగాయి. వెంటనే సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకొని ఇరు వర్గీయులనుచెదరగొట్టారు. ఏదేమైనా మునుగోడులో కాంగ్రెస్ పార్టీ గ్రూప్ తగాదాలతో కార్యకర్తలలో అసహనం మొదలవుతుంది. రాష్ట్ర నాయకత్వం పట్టించుకోకుంటే మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

